


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 104 | మంగళవారం 14 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

### నెలఖారు వరకు గడువు పొడిగింపు

పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను బకాయిలపై ఆస్తిపన్ను బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 31 మార్చి 2026 నాటికి ఉన్న బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అయితే ఈ గడువును ఈ నెలాఖరు వరకు పొగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ రాయితీని పొందాలంటే బకాయి మొత్తం పూర్తిగా చెల్లించి, మిగిలిన 50 శాతం వడ్డీని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆస్తిపన్ను చెల్లించని వారికి గోల్డెన్ ఛాన్స్ అని చెప్పుకోవాలి.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు

### ఢిల్లీ హైకోర్టులో విచారణ

### దర్యాప్తు సంస్థల తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణనుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మను తొలగించాలని కోరుతూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. సోమవారం హైకోర్టు పిటిషన్‌పై విచారణ జరిపింది. కేజ్రీవాల్ స్వయంగా తన వాదనలు వినిపించారు. విచారణ పక్రియలో పక్షపాతం ఉండవచ్చంటూ ఆందోళన



## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు



సింగర్ మంగ్లీ, రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని పేరు. తన పాటలతో.. పాటంటే మంగ్లీ, మంగ్లీ అంటే పాట అన్నట్లుగా ఎదిగారు. ఊరువాడ తన గొంతుతో ఉర్రూతలూగించిన ఈ జానపద కోకిల, ఇప్పుడు 'నోట్ల' డప్పు కొడుతోందా? స్టేజ్ మీద స్టెప్పులేసే మంగ్లీ, ఇప్పుడు పోలీస్ స్టేషన్ చుట్టూ చక్కర్లు కొట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అసలు ఈ 200 కోట్ల కథ ఏంటి? ఎవరిని నమ్మించి ముంచేశారు.? ఈ స్కామ్‌లో నిజంగానే మంగ్లీ పాత్ర ఉందా.?



## 200 కోట్ల స్కామ్‌లో మంగ్లీ పాత్ర ఏంటీ?

### అసలు సూత్రదారులు ఎవరు?

ఒకప్పుడు మంగ్లీ గొంతు వింటే పల్లె పులకరించేది.. కానీ ఇప్పుడు మంగ్లీ పేరు వింటే వివాదాలు పలకరిస్తున్నాయి. తాజాగా 200 కోట్ల స్కామ్ ఆరోపణలు ఆమె చుట్టూ ముసురుకున్నాయి. ఒక విధంగా చెప్పలంటే మంగ్లీ టైమ్ అస్సలు బాలేదు.! మొన్న తిరుమలలో ప్రొటోకాల్ వివాదం.. అంతకుముందు బోనాల పాటలో పదాల గొడవ.. ఆ తర్వాత కాళహస్తిలో డ్యాన్స్ ఇష్యూ. ఇలా ఒకదాని తర్వాత ఒకటి ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి. అయితే ఇవన్నీ ఒకెత్తు.. ఇప్పుడు వచ్చిన '200 కోట్ల స్కామ్ మరో ఎత్తు. ఇది కేవలం పాటల గొడవ కాదు.. సామాన్యుల జేబులకు పడ్డ కన్నాల గురించి! మంగ్లీ మాట నమ్మి పైసలు పోగొట్టుకున్న బాధితులు, ఇప్పుడు ఆమెపై నిప్పులు చెరుగుతున్నారు. గోకుల నందన ఇన్ఫ్రా అనే కంపెనీలో మంగ్లీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. అయితే స్కామ్ జరిగింది కూడా ఇదే కంపెనీ పేరుతో కావడంతో మంగ్లీ కూడా ఈ స్కామ్‌లో ఉన్నారనే ఆరోపణలకు మరింత బలం చేకురింది. కంపెనీలో.. మంగ్లీ కేవలం బ్రాండ్ అంబాసిడర్ మాత్రమేనా?

### దరఖాస్తు నుంచి అనుమతుల వరకు ఆన్‌లైన్ కేంద్ర కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ బృందంతో సిఎం సమీక్ష

## నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2

మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు అన్నారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకు వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై చర్చించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల సులభతరంపై మాట్లాడారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్.. ముఖ్యమంత్రి ఎదుట ఉంచారు. ఈ ప్రతిపాదనలపై వివిధ శాఖల



## అక్రమాస్తుల కేసు..

### దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతికి రెండ్రోజుల కస్టడీ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) కాళింగిరి శాంతిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ నగర ఏసీబీ కోర్టు



## రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఎపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది.

అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని



## అమెరికా-ఇరాన్ మధ్య హై టెన్షన్...

ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ జలసంధిని తన నియంత్రణలోకి తీసుకునేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అంతర్జాతీయంగా ఆందోళనకు



## తిరుమల కొండపై అక్రమ వసూళ్లు...

తిరుమలలో భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఓ ఉద్యోగిపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కఠిన చర్యలు తీసుకుంది. లగేజీ సెంటర్‌లో పనిచేస్తున్న నరసింహారెడ్డి అనే ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని విధుల నుంచి తొలగించింది.



## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు


### హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన రామ్మోహన్

శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు.



## ఈ నెల 15న ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పథకాన్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా ధరణికోటలో ఏర్పాటు చేసిన నూతన అన్న క్యాంటీన్‌ను ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రారంభించనున్నారు. పేదలు, కార్మికులు, విద్యార్థులకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.'అందరికీ ఆహార భద్రత' అనే నినాదంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజూ 2.10 లక్షల మందికి భోజనం అందిస్తుండగా,



## ఇక చొరబాటుదారులను తరిమికొట్టే సమయం వచ్చింది

దేశంలో నక్సలిజాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా అణిచివేసిందని, ఇప్పుడు చొరబాటుదారులను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని అన్నారు.మమతా బెనర్జీని గద్దె దించాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు.



# అమెరికా-ఇరాన్ మధ్య హై టెన్షన్..

దారితీస్తున్నాయి. ఈ చర్య కేవలం దౌత్యపరమైన అంశంగానే కాకుండా, ఒక భారీ ప్రాంతీయ యుద్ధానికి నాంది పలికే అవకాశం ఉందని రక్షణ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీయడంతో పాటు, అంతర్జాతీయ చమురు సరఫరాపై పూర్తి ఆధిపత్యం చెలాయించాలనే లక్ష్యంతో ట్రంప్ సర్కార్ ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే సైనిక బలగాలను మోహరించి, ఈ మార్గంలో నౌకల రాకపోకలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోవాలని అమెరికా భావిస్తోంది. అయితే, అమెరికా చర్యలను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ ప్రాదేశిక జలాల్లోకి అమెరికా సైన్యం ప్రవేశిస్తే అది యుద్ధ ప్రకటనే అవుతుందని, హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ ఇప్పటికే గట్టిగా హెచ్చరించింది. ప్రపంచంలోని మొత్తం చమురు రవాణాలో దాదాపు 20 శాతం ఈ జలసంధి నుంచే జరుగుతుంది. ఇక్కడ చిన్నపాటి ఉద్రిక్తత తలెత్తినా, ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయం. ఇది చమురు దిగుమతులపై ఆధారపడిన దేశాల ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేస్తుంది. ఒకవేళ అమెరికా ఈ జలసంధిని దిగ్బంధనం చేస్తే, అది విపరీత పరిణామాలకు దారితీస్తుందని, పశ్చిమాసియాలోని ఇతర దేశాలను కూడా యుద్ధంలోకి లాగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, అంతర్జాతీయ చట్టాల ప్రకారం హర్మూజ్ ఒక అంతర్జాతీయ జలమార్గం కావడంతో, ఏకపక్షంగా నియంత్రించడం అమెరికాకు పెద్ద సవాలుగా మారనుంది. ఈ పరిణామాలు ప్రపంచాన్ని మరో ఇంధన సంక్షోభం, యుద్ధం అంచున నిలబెడుతున్నాయి.

# తిరుమల కొండపై అక్రమ వసూళ్లు...

తిరుమలలోని లగేజీ డిపాజిట్ కేంద్రంలో నరసింహారెడ్డి భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. విచారణ జరిపిన అధికారులు, ఆరోపణలు నిజమని తేలడంతో అతడిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించారు. వాస్తవానికి టీటీడీ భక్తులకు లగేజీ డిపాజిట్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. ఈ సేవలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని టీటీడీ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని భక్తులను కోరింది. అలాంటి ఘటనలు ఎదురైతే, టీటీడీ విజిలెన్స్ కంట్రోల్ నంబర్ 9866898630కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించింది. భక్తులకు అందించే ఉచిత సేవల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టీటీడీ హెచ్చరించింది.

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.

# అక్రమాస్తుల కేసు..

ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 15, 16 తేదీల్లో ఆమెను విచారించేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న శాంతిని ఏసీబీ అధికారులు త్వరలోనే కస్టడీలోకి తీసుకోనున్నారు. ఈ నెల 7న శాంతికి సంబంధించిన నివాసాలు, కార్యాలయాలపై ఏకకాలంలో దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు ఆమెను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాడేపల్లి, ఉండవల్లి, విశాఖపట్నం సహా పలు ప్రాంతాల్లో సుమారు 10 గంటల పాటు సోదాలు జరిపారు. ఈ సోదాల్లో ఆమె ఆదాయానికి మించి రూ.1.37 కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు.సోదాల సందర్భంగా విశాఖపట్నంలో ఒక నివాస ఫ్లాట్, కుంచనపల్లిలో జీ+2 భవనం, 776 గ్రాముల బంగారు ఆభరణాలు, దాదాపు 3 కిలోల వెండి వస్తువులు, రూ.1.15 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.3 లక్షలు, ఒక కారు, మోటార్‌సైకిల్‌తో పాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. కాగా, 2020లో ఏపీపీఎస్సీ ద్వారా దేవాదాయ శాఖలో ఏసీగా నియమితులైన శాంతి, రెండేళ్ల వ్యవధిలో రెండోసారి సస్పెన్షన్‌కు గురయ్యారు. 2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవకతవకల ఆరోపణలతో ఆమెను సస్పెండ్ చేశారు. జులై 2024 నుంచి మార్చి 2026 వరకు సస్పెన్షన్‌లో ఉన్న ఆమెపై, గత నెలలోనే సస్పెన్షన్ ఎత్తివేయగా, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. మరోవైపు, తన రెండున్నరేళ్ల కుమారుడిని కలిసేందుకు ములాఖత్ అనుమతి కోరుతూ శాంతి దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును కోర్టు ఏప్రిల్ 16కు వాయిదా వేసింది.

# ఈ నెల 15న ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

తాజాగా మరో 62 గ్రామీణ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరనుంది. ధరణికోటలో ప్రారంభం కానున్న ఈ క్యాంటీన్ ద్వారా స్థానిక ప్రజలు, ముఖ్యంగా రోజువారీ కూలీలు, వ్యవసాయ కార్మికులు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం పొందవచ్చు. సీఎం చంద్రబాబు హాజరయ్యే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొనే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ పథకాన్ని విస్తరించి, పేదలకు అండగా నిలవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇక చొరబాటుదారులను తరిమికొట్టే సమయం వచ్చింది: అమిత్ షా

రాబోయే ప్రభుత్వం బీజేపీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ రోజు తృణమూల్ కాంగ్రెస్ గూండాలు అరాచకాలకు స్వస్తి చెప్పి ఇళ్లలోనే ఉండిపోవాలని లేదంటే తమ ప్రభుత్వం వచ్చాక వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బెంగాల్ సహా అన్ని రాష్ట్రాల్లో ఉన్న చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని అమిత్ షా అన్నారు.మమతా బెనర్జీ ప్రభుత్వం గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతిచ్చారని, కానీ నాటి కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, చొరబాట్లపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పైగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ధ్వజమెత్తారు. పహల్గామ్ ఉగ్రదాడికి మోదీ ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుందని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు ఒంటరిగా తిరగాల్సిన అవసరం ఏమొచ్చిందని గతంలో మమతా బెనర్జీ అన్నారని, అలాంటి మాటలు ఆమె పదవికి సిగ్గుచేటు అన్నారు. ఆర్జీకర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్ధరాత్రి కూడా మహిళలు ధైర్యంగా తిరిగే వాతావరణాన్ని తాము బెంగాల్‌లో సృష్టిస్తామని అమిత్ షా తెలిపారు.

# ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

సీడీఎమ్‌ఏ కమిషనర్ సంపత్ కుమార్ సూచనల మేరకు.. ఈ రాయితీ అమలు ఏప్రిల్ 30 వరకు మాత్రమే అమల్లో ఉండనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై మాత్రమే 50 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుంది. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వెంటనే వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్నును ఏప్రిల్ 30, 2026 లోపు ముందస్తుగా మొత్తం చెల్లించేవారికి 5 శాతం అదనపు రాయితీ కూడా లభిస్తుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలోనూ రాయితీ అమలులో ఉండనుంది. పట్టణాభివృద్ధికి పన్నులు చెల్లించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే సమీప మున్సిపల్ కార్యాలయం, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# అంబేడ్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేద్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్పించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్తాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హాపూర్ మహారాజ్ సాహు మహరాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఞాబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. ఆయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు.

తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

## మరోమారు ఎదురు కాల్పులు మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు

వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా సాక్షుల వాంగ్మూలాలపై చేసిన వ్యాఖ్యలు తనను దోషిగా, అవినీతిపరుడిగా చిత్రీకరించేలా ఉన్నాయని కేజ్రీవాల్ కోర్టుకు తెలిపారు. దర్యాప్తు సంస్థలపై కూడా కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వంటి దర్యాప్తు సంస్థలు మొదట సాక్షులను అరెస్టు చేసి.. ఆ తర్వాత ఇతరులను ఇరికించేలా వారి నుండి బలవంతంగా వాంగ్మూలాలను తీసుకుంటున్నాయని అన్నారు.

కాగా, ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో కేజ్రీవాల్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది. ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఏప్రిల్ 6వ తేదీన విచారణ జరిపింది. ఈ సందర్భంగా, కేజ్రీవాల్ సహా పలువురు దాఖలు చేసిన రెక్యూసల్ పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని సీబీఐకి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది.

# శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్ధాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## 200 కోట్ల స్కామ్‌లో సింగర్ మంగ్లీ పాత్ర ఏంటీ?

లేక వెనకుండి నడిపించిన డైరెక్టరా? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. పోలీసులు 10 కోట్లు అంటే.. బాధితులు 200 కోట్లు అంటున్నారు. అంటే ఇక్కడ లెక్కల్లో భారీ మొత్తంలో తేడా కొడుతోంది! మంగ్లీ ఏమో నాకేం తెలీదు.. నేను అమాయకురాలిని అని నార్సింగిలో ఫిర్యాదు చేశారు. పంజాగుట్టలో ఆమెపై కేసు నమోదైతే.. ఆమె వెళ్లి నార్సింగిలో కంప్లైంట్ ఇవ్వడం చూస్తుంటే.. సీన్ చాలా రివర్స్‌లో ఉన్నట్టు కనిపిస్తోంది. తర్వాత మళ్లీ పంజాగుట్టలో కూడా ఫిర్యాదు చేశారనుకోండి అది వేరే విషయం. విషయానికి వస్తే.. అడ్వకేట్ సుబ్బారావు అనే వ్యక్తి మంగ్లీ ఆమె తమ్ముడు శివ, తన స్నేహితులు మధు, భరత్ చౌహాన్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గోకుల నందన ఇన్ఫ్రా సంస్థలో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించి సుమారు 150 మందికిపైగా డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్దకు వచ్చి బాధితులు మొరపెట్టున్నారని సుబ్బారావు తెలిపారు. ఈ స్కామ్ విలువ సుమారు 200 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని ఫిర్యాదులో చెప్పారు. వాటితో పాటు భరత్ చౌహాన్ డబ్బు కట్టలను లెక్కిస్తున్న వీడియోను కూడా ఆయన రిలీజ్ చేశారు. దీంతో విషయం మరింత రాజుకుంది. ఈ టీమ్ వసూళ్లకి పాల్పడితే మంగ్లీ ప్రమోషన్ చేశారంటూ బాధితులతో కలిసి పోలీసులకు కంప్లయింట్ ఇచ్చారు. మరోవైపు 'మాకు కంపెనీ గురించి తెలియకపోయినా, మంగ్లీని చూసి, ఆమె మాటలు నమ్మి మా కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టాము. ఇప్పుడు కంపెనీ బోర్డు తిప్పేస్తే, ఆమెకు సంబంధం లేదనడం సరికాదు" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతన్నారు. ఈ విషయంపై కాస్త లేటయినా ఘాటుగా రియాక్ట్ అయ్యారు మంగ్లీ. మనీ మ్యాటర్.. లాయర్ ఆరోపణలు.. ఈ రెండింటిని తిప్పికొట్టారు. తన వ్యక్తిత్వానికి భంగం కలిగేలా.. అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయల స్కామ్ అంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదన్నారామె. సోషల్ మీడియాతో ఎదిగిన తనను.. అదే సోషల్ మీడియా అప్రతిష్టపాలు చేస్తుందని ఊహించలేదని మంగ్లీ కన్నీరు పెట్టున్నారు. కాస్త ఎమోషనల్ అవుతూనే ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌తో సంబంధం లేదని మంగ్లీ కుండబద్దలు కొట్టారు. అడ్వకేట్ సుబ్బారావు సెలెబ్రిటీగా మారాలి అని టార్గెట్ పెట్టుకున్నారు. ఫేమస్ అవ్వడమే తన లక్ష్యమని మంగ్లీ ఆరోపించారు. శ్రీముఖి అంటే క్రష్ అని చెప్పాడని మంగ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా ద్వారా ఫేమస్ అయి బిగ్‌బాస్ లోకి వెళ్ళాలి సుబ్బారావు అనుకుంటున్నాడని అన్నారు. అందుకే నన్ను ఇలా ఇరికించాలని ప్రయత్నిస్తున్నాడు అంటూ మంగ్లీ ఎమోషనల్ అయ్యింది. మంగ్లీ చెప్పింది నిజమైతే.. మరి స్కీమ్ పేరుతో జరిగిన స్కామ్‌లో ఉన్నదెవరు? పైసా వసూల్ డైరెక్షన్ ఎవరిది? వీడియోలో కన్పిస్తోన్న డబ్బంతా ఎవరి చేతుల్లోకి వెళ్లిపోయింది? మంగ్లీ ఆరోపిస్తున్నట్టు ఫేమ్ అయ్యేందుకే అడ్వకేట్ సుబ్బారావు ఇంత హంగామా చేస్తున్నారా అన్నది పోలీసుల విచారణలోనే తేలాలి. ఏది ఏమైనా మంగ్లీ వ్యవహారం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్ మారింది.

# నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2

ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనల్లో రాష్ట్రం చాలా ముందుందని సందీప్ పౌండ్రిక్ చెప్పగా.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం అవలంబిస్తున్నట్లు వెల్లడించారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3 చేపడుతున్నారా? అని సందీప్ పౌండ్రిక్‌ను సీఎం అడిగారు. జూన్ నెల నుంచి ఫేజ్-3పై పని చేస్తామని ఆయన తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని సీఎం కోరారు.ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణం విషయంలో రాజీపడొద్దన్నారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అటవీ చట్టాలను సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. ఫైర్ సేఫ్టీపై నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనల విషయంలో పలు సూచనలు చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలన్నారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా నిబంధనలు సవరించాలన్నారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని దిశానిర్దేశం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని సూచించారు. మే నెలాఖరులోగా డీరెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని.. ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని దిశానిర్దేశర చేశారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతుల ఏర్పాటుకు ఇప్పుడున్న ప్రక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని సూచించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతిపాదనలకంటే ఏపీ చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

# రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.



# నీటి ఆవశ్యకత పై రాయలసీమ సాగునీటి సాధన సమితి మరో ముందడుగు.

### "జననీ జన్మభూమిశ్చ" గేయాన్ని ఆవిష్కరించిన విద్యార్థులు

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 13 ( నంది పత్రిక )** సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి తదితర అంశాలపై గత పదమూడేళ్ళుగా అనేక కార్యక్రమాలు చేపట్టిన రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రజలలో మరింత చైతన్యం తీసుకురావడానికి సాహిత్య రూపంలో గేయాలను విడుదల చేస్తోంది. అందులో భాగంగా విద్యార్థులు, యువతతో " జల ఆవశ్యకత - జల సంరక్షణ " అంశంపై సమితి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆదివారం నంద్యాల పట్టణంలోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక వారు తమ కార్యాలయంలో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విద్యార్థులతో మమేకమై "జలమే జీవం.. జలమే సంపద జలమే బలం.. జలమే సర్వస్వం..!" అని వివరిస్తూ సకల జీవరాసులకు నీటి ప్రాధాన్యత గురించి వివరించారు. ఏ ప్రాంతమైనా సమగ్ర అభివృద్ధి జరగాలంటే త్రాగు, సాగునీరు ముఖ్యమనీ..రాయలసీమకు అన్ని వనరులు వున్నప్పటికీ ఇంకా అభివృద్ధికి నోచుకోకపోవడం ఆవేదన కలిగిస్తోందనీ ఈ నేపథ్యంలో మన హక్కుల గురించి యువత లో చైతన్యం వచ్చి సాధించుకున్నప్పుడే మన జన్మభూమి అభివృద్ధి



జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సమితి రూపొందించిన "జననీ జన్మభూమిశ్చ" గేయాన్ని విద్యార్థులతో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ ఆకుమల్ల రహీం, సమితి కార్యవర్గసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ ట్యాంకును పడగొట్టి పుణ్యం కట్టుకోండి

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 13 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామంలోని రక్షిత మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంకును పడగొట్టి పుణ్యం కట్టుకోవాలని ఆ గ్రామ ప్రజలు నంద్యాల జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నారు. మంచినీళ్ల ట్యాంకును పడగొట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయడం ఏమిటి అని ఆశ్చర్య పోయారు సుమా! ట్యాంకు పడగొట్టాలి అనే ప్రజా విజ్ఞప్తికి ఓ కారణం కూడా ఉంది. ఈర్నపాడు గ్రామంలో 25 సంవత్సరాల క్రితం రామాలయం సమీపంలో రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం జరిగింది. ఈ ప్రాంతంలో బోరు ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలకు నీటి సరఫరాను అందిస్తూ ఉండేవారు. కాలక్రమేనా బోరులో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. దీనితో కర్నూలు కడప కాల్వ వద్ద ఉన్న బోరునే ఆధారం చేసుకొని గ్రామ ప్రజలకు నీటి సరఫరా చేస్తూ ఉన్నారు. గత 15 సంవత్సరాల నుండి ట్యాంకుకు నీటి సరఫరా నిలిచిపోవడంతో ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతం ట్యాంకు నిరుపయోగంగా ఉండడంతో మూడు పిల్లర్లు బాగా దెబ్బతిన్నాయి. ట్యాంకు అప్పుడు ఇప్పుడా అనే విధంగా కూలెందుకు సిద్ధంగా ఉంది. జనసంచారం ఉన్న ప్రాంతంలో ఈ ట్యాంకు ఉండటం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదీ కాక ప్రతి మంగళవారం ఈర్నపాడు గ్రామంలో వారపు సంత జరుగుతూ ఉంటుంది. గ్రామంలోని ప్రజలందరూ ఈ ప్రాంతానికి వచ్చి వారపు సంతను చేసుకొని వెళ్తూ ఉంటారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ ట్యాంక్ ఉండటంవల్ల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. జిల్లా కలెక్టర్ విషయంలో వెంటనే చర్య తీసుకొని ట్యాంకును పడగొట్టించి పుణ్యం కట్టుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.





# పి ఏ వి గ్రూప్ లో బోనస్ ల పండుగ

**పి ఏ వి గ్రూప్ నూతన కార్యాలయ ప్రారంభం పురస్కరించుకొని సిబ్బందికి నగదు బహుమతి తో పురస్కారం**

**11 లక్షల ఇరవై వేల రూపాయలను కానుకగా అందించిన పిఏవి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్**

**పట్టణంలో కరోనా మహమ్మారి సేవల అనంతరం మరోసారి ఉదారత చాటుకున్న పబ్బతి వేణుగోపాల్**

**పిఏవి గ్రూప్ సిబ్బంది అహర్నిశలు కష్టపడడంతోనే అభివృద్ధి సాధ్యమైందిబి పబ్బతి వేణుగోపాల్**

**పీఏ వి గ్రూపు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కష్టపడతాం బిపి ఏ వి గ్రూప్ సిబ్బంది**





**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 13 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో కరోనా మహమ్మారి విజృంభన కష్టకాలంలో అందరికన్నా ముందుగా స్పందించి ఎంతోమందికి భోజనాలు పంపిణీ చేసి ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు పి ఫోర్ కమిటీ మెంబర్ పిఏవి గ్రూపు చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ పట్టణంలో పలువురికి ఆదర్శంగా నిలిచారు సోమవారం పి ఏ వి గ్రూప్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని సిబ్బందికి లక్షల రూపాయల బోనస్ లు ఇచ్చి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు తన వద్ద పి ఏ వి గ్రూపులో పనిచేస్తున్న సిబ్బందికి వారి వారి సీనియార్టీలను బట్టి రూ లక్ష రూపాయల ను ఒక్కొక్కరికి బోనస్ గా అందజేశారు 20 మంది ఆఫీస్ సిబ్బందికి పిఏవి గ్రూపు నూతన కార్యాలయంలో సోమవారం రాత్రి 8 గంటలకు జరిగిన కార్యక్రమంలో సిబ్బందికి ఒక్కొక్కరికి శాలువా కప్పి మెమొంటో ,బోనస్ చెక్కు లను ఇచ్చి సత్కరించారు అనంతరం చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ పి ఏ వి గ్రూప్ అభివృద్ధిలో సిబ్బంది అహర్నిశలు కష్టపడి భాగమయ్యారన్నారు పి ఏవి గ్రూపులో తన వాటాగా వచ్చిన దానిలో కొంత భాగం 11 లక్షల ఇరవై వేల రూపాయలను సీనియార్టీ ప్రకారం లక్ష రూపాయలకు తక్కువ కాకుండా అందరికీ పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు దినదినాభివృద్ధి చెందుతున్న పిఏవి గ్రూప్ భవిష్యత్తులో కూడా లాభాలలో సిబ్బందికి బోనసులను అందించడం జరుగుతుందని హర్షద్వానాల మధ్య ప్రకటించారు పి ఏ వి గ్రూప్ సిబ్బంది మాట్లాడుతూ ఎంతోమంది యజమానులు ఎంత కష్టపడినా జీతంతోనే సరిపెడుతూ ఇంకా పని చేయాలని ఒత్తిడికి గురి చేస్తూ ఉంటారు కానీ పి ఏ వి గ్రూప్ యాజమాన్యం చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ ఎప్పుడూ కూడా ఒత్తిడికి గురి చేయరు టార్గెట్ల పేరుతో వేధించడం జరగలేదు అంతేకాకుండా లక్షల రూపాయలను బోనస్ గా ఇచ్చి మమ్మల్ని మరింత కష్టపడేలా ప్రోత్సహిస్తున్నారు. ఇకపై మేమంతా పీఏ వి గ్రూప్ మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకునేలా మరింత కృషి చేస్తామని చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ కి ధన్యవాదాలు తెలిపారు





# అపరిచితులతో అప్రమత్తం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 13:** అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని శక్తి టీమ్ యాప్ బృందం విద్యార్థినిలకు సూచించింది. సోమవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలకు యాప్ గురించి అవగాహన కల్పించారు. నంద్యాల ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు శక్తి టీం బృందం హెడ్ కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ,మహిళా పోలీస్ లక్ష్మీదేవి, విద్యార్థినిలకు నోటచ్, ఎమర్జెన్సీ 112 కాల్ గురించి వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వారు ఏదైనా తినుబండారాలు, వస్తువులు ఇచ్చినచో, తినరాదని చెప్పారు. అమ్మాయిని పట్ల చెడుగా ప్రవర్తించినట్లయితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలియజేప్పాలని, లేనిపక్షంలో 112 కు ఫోన్ చేయాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులకు శక్తి యాప్ గురించి వివరించి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి వారికి అవగాహన కల్పించారు.



## రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 13 ( నంది పత్రిక )** నంద్యాల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారిని వారి నంద్యాల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది గోపిశెట్టి వెంకట నాగ ప్రసాద్ ( జివిఎన్ ప్రసాద్) మరియు వారి బృందానికి మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాదుల సంక్షేమానికి మరియు బార్ అసోసియేషన్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు . సమాజంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైనదని . సామాన్యులకు న్యాయం చేకూర్చడంలో మీరు నిరంతరం కృషి చేయాలన్నారు. న్యాయవాదుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఉందని . నంద్యాల న్యాయవాదుల సంఘానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, కోర్టు ప్రాంగణంలో సమస్యల పరిష్కారం మరియు న్యాయవాదుల భవన నిర్మాణాలకు సంబంధించి నా వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు . న్యాయవ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు న్యాయవాదులు అండగా ఉండాలని మంత్రి ఫరూక్ కోరారు ఈ కార్యక్రమంలో నంద్యాల నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు జివిఎన్ ప్రసాద్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ కె. గౌరీ శంకర్, స్పోర్ట్స్ సెక్రటరీ పుసులూరు ప్రసాద రెడ్డి, లేడీ రిప్రజెంటేటివ్ శ్రీదేవి , ఏపీపీ రాజేశ్వర రెడ్డి, సీనియర్ న్యాయవాది జి. జయకృష్ణ, ఎస్ఐ ఖలీల్ , అరిగెల రఘు ప్రకాష్ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.





# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి

**ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి**

**జలధారజలహారతి వంద రోజుల ప్రణాళిక నివేదికలను వెంటనే అందించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు నంది పత్రిక.....** అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.సమీక్షలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ౭+=౽ా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిటిషనర్లకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ ను స్పష్టంగా ఇవ్వడం ఇవ్వాలని, ఒక వేళ సమస్య పరిష్కరించ లేకపోతే ఎందువల్ల సమస్యను పరిష్కరించలేకపోతున్నామో, పిటిషనర్లకు బాగా అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, గడువు ముగిసే వరకు చూడకుండా, ఆఖరి రోజు దరఖాస్తులను చూసి హడావుడిగా పరిష్కరిస్తే నాణ్యత ఉండదన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే పిటిషనర్లతో మాట్లాడాలన్నారు. రీఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ శాతాన్ని పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నామని, నిర్మాణాలను వేగవంతం చేసే దిశగా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జలధారజలహారతి కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికకు సంబంధించి గ్రామ పంచాయతీ వారీగా పనులను గుర్తించి మ్యాపులతో సహా వెంటనే నివేదికలను అందించాలని జిల్లా కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ అంశానికి సంబంధించిన శాఖలు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో నీటి భద్రత, నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు కృషిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు తమ కార్యక్రమాలకు సంబంధించి ఆన్‌లైన్ డేటాతో పాటు శాఖల పనితీరులో ఎక్కడ బలంగా ఉన్నారు, ఎక్కడ బలహీనతలు ఉన్నాయో, ఇంకా ఎక్కడ దృష్టి పెట్టాలో స్పష్టంగా తెలియచేసేలా విశ్లేషణ నివేదికలను శుక్రవారం సాయంత్రం లోపు అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



ఏప్రిల్ 14 వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ను పాటించాలని, ప్రోటోకాల్ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్వో, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీపి మండల్ ఆశయాలను నెరవేరుద్దాం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** బీసీల రిజర్వేషన్ల పితామహుడు బిందెశ్వర ప్రసాద్ మండల్ పిబి వర్ధంతి కార్యక్రమం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బిందెశ్వర ప్రసాద్ మండల్ విగ్రహానికి బీసీ జాతీయ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి బీపీ మండల్ చేసిన కృషిని కొనియాడారు బీపీ మండల్ ఆశయాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముందుకు తీసుకొని పోతుంది అన్నారు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని మహిళా రిజర్వేషన్లు బిసి మహిళలకు ప్రత్యేక కోటా కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రులతో శాఖ ఏర్పాటు చేయాలని కోరారు బీసీ బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి బీసీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ నాయకులు శ్రీనివాసులు, బొందలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, కృస్నోజిరావు, బాలచంద్రుడు, రమ్య, శ్రావణి, అశోక్ కుమార్, రఘుగిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 5 అడుగుల చిత్ర పఠాన్ని గీసిన 4 వ తరగతి బాలుడు

**బేతంచెర్ల ఏప్రిల్ 13 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీకి చెందిన 4వ తరగతి చదువు కొనుతున్న ఎన్. రాజేంద్ర, దుర్గమ్మల రెండవ కుమారుడు ఎన్. యువన్ తేజ్ సోమవారం సుమారు 4 గంటలు కష్ట పడి, 5 అడుగులు ఎత్తు ఉన్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ చిత్ర పటాన్ని గీశాడు.ఈ విషయం తెలుసుకున్న, దుర్గాపేట కాలనీ వాసులు మరియు జ్ఞాన నిధి సేవా సంస్థ బేతంచెర్ల వారు ఎన్ యువన్ తేజ్ ని అభిందించారు.



## తెలంగాణలో ఈ నెల 22 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

తెలంగాణలో ఆర్టీసీ సమ్మె సైరన్ మోగింది. ఈ నెల 22వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. గత నెల 13వ తేదీన యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చినట్లు తెలిపింది. కానీ యాజమాన్యం నుంచి ఎలాంటి హామీ రాలేదని వెల్లడించింది. ప్రభుత్వం, యాజమాన్యం ముందు తాము 32 డిమాండ్లను ఉంచామని పేర్కొంది. ఈ మేరకు ఆర్టీసీ జేఏసీ వైస్ ఛైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె నుంచి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని పలు డిమాండ్లు యాజమాన్యం ముందు ఉంచినట్లు తెలిపారు.





# ఎండలు మండుతున్నాయి.. జాగ్రత్త సుమా!

**హైదరాబాద్ నంది పత్రిక.....**భాగ్యనగరంలో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఏప్రిల్ నెలలోనే ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల మార్కును చేరుతుండటంతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని అస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఫిజీషియన్ మరియు డయాబెటాలజిస్ట్ డాక్టర్ కృష్ణ మూర్తి హెచ్చరించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు వేసవి తాపానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు.డీహైడ్రేషన్ పట్ల అప్రమత్తత: శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవడమే వేసవిలో ప్రధాన రక్షణ కవచమని డాక్టర్ తెలిపారు. ప్రతిరోజూ కనీసం 2.5 నుంచి 3.5 లీటర్ల నీటిని తాగాలని సూచించారు. మంచినీటితో పాటు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ (ాా=ాా) వంటి సహజ సిద్ధమైన ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కాఫీ, టీ వంటి పానీయాలు శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి కాబట్టి వాటికి వీలైనంత దూరంగా ఉండటం మంచిది.

**మధ్యాహ్నం బయటకు రావద్దు:** ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రతతో పాటు అతినీలలోహిత కిరణాల (ఖఎ ఝఖఎం) ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ తప్పనిసరిగా వాడాలి. వదులుగా ఉండే లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం వల్ల చర్మ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.ఆహారంలో మార్పులు అవసరం:వేసవిలో జీర్ణక్రియ మందగిస్తుంది కాబట్టి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. పుచ్చకాయ, కర్బూజ, కీరదోస వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలి. నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు ఎక్కువగా ఉండే ఆహారానికి దూరంగా ఉండాలి. రోడ్డు పక్కన అమ్మే కట్ చేసిన పండ్లు, అపరిశుభ్రమైన నీటితో చేసిన పానీయాల వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.లక్షణాలను గుర్తించండి: వడదెబ్బ తగిలినప్పుడు విపరీతమైన దాహం, కళ్లు తిరగడం, తలనొప్పి, కండరాల నొప్పులు మరియు మూత్రం తక్కువగా రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సంకేతాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**దీర్ఘకాలిక రోగులకు ప్రత్యేక సూచనలు** మధుమేహం , రక్తపోటు కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఎండ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. డయాబెటిస్ కోసం వాడే కొన్ని మందులు డీహైడ్రేషన్‌కు కారణం కావొచ్చు. కాబట్టి, రోగులు తమ మందుల విషయంలో లేదా ఏవైనా అసౌకర్యాలు కలిగితే వెంటనే సంబంధిత వైద్యుల సలహాలు తీసుకోవాలని డాక్టర్ కృష్ణ మూర్తి సూచించారు.



# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి




**కర్నూలు నంది పత్రిక.....**జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరిగారు, జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్ గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 11ప్రైవేటు కంపెనీలలో ఉన్న 650 ఖాళీలను భర్తీ నిమిత్తం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎమ్మిగనూరు లో ఏప్రిల్ 21వ తేది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా చీఖఅజూబఅఋఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి మాట్లాడుతూ... జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.ఽ7799494856,9642735717

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, డి.ఆర్.డి.ఏ రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా పనిచేయండి




**100% ఫిర్యాదుల పరిష్కారం తప్పనిసరి**

**విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు**

**గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం -**

**సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం**

**సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్లు, షోకాజ్ నోటీసులు -**

**పనితీరుపై కఠిన నిఘా**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13(నంది పత్రిక):–** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీగా పనిచేస్తూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ముందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పరిష్కరించిన కొన్ని గ్రీవెన్సులు మళ్లీ రీఓపెన్ అవుతున్నాయని, అలాంటి కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖలకు సంబంధించిన 17 మంది అధికారులతో తాను సమీక్షిస్తానని తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత కోసం అధికారుల సమక్షంలోనే ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలను నమోదు చేసి సీఎం కార్యాలయానికి నివేదిక పంపుతామని తెలిపారు. ప్రతి వారం జరిగే సమీక్షలకు ముందు 100 శాతం ఫిర్యాదుల పరిష్కారం జరగాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. పీజీఆర్ఎస్ నివేదికలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత వివరాలను నిర్దేశిత సమయంలో గా సమర్పించాలన్నారు. ఫిర్యాదుదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం లేదా వారి వద్దకు వెళ్లి పరిష్కారం నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఐగాట్ "4-అవర్ లెర్నింగ్" కార్యక్రమాన్ని పూర్తి చేసి వెంటనే సర్టిఫికెట్లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారుల హాజరు, పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం సహించబోమని సూచించారు. పనితీరు ఆధారంగా మార్కులు ప్రకటిస్తామని తెలిపారు. అలాగే, కేపీఐల నమోదు, శిక్షణా కార్యక్రమాలు, సర్ప్రైజ్ తనిఖీలు, షోకాజ్ నోటీసుల జారీ వంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సెన్సస్ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇటీవల బేతంచెర్ల మండలంలోని ఆర్. కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు తెలిపారు. కొన్ని శాఖల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతుండటంపై స్పందిస్తూ, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త బురుజు గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల పనులను వేగవంతం పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సదుపాయాల కల్పనలో జరుగుతున్న ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత శాఖలు సమన్వయంతో పని పెంచాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డేకు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నందున, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జలధారజలహారతి కార్యక్రమాలపై నిరంతర సమీక్ష ఉంటుందని, కె.సి కాలువ మరియు తెలుగు గంగ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే ఇతర పథకాల కింద కూడా పనులు చేపట్టాలని సూచించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆవుల మృతి

**– రైతుకు రూ.1 లక్ష సహాయం**

**బాధిత రైతుకు అండగా జిల్లా యంత్రాంగం**

**- కలెక్టర్ చేతుల మీదుగా నష్టపరిహారం**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13(నంది పత్రిక):–** రుద్రవరం మండలం భూమనాయుడుపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఆవులను కోల్పోయినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, సంబంధిత రైతుకు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లోపం కారణంగా సుధాకర్ తన జీవనోపాధికి ఆధారమైన రెండు ఆవులను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాధారణంగా వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సందర్భంలోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం వర్తిస్తుందని, ఈ ఘటనలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా సహాయం అందించే అవకాశం లేదని తెలిపారు. అయితే, రైతు ఎదుర్కొన్న కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, పశుసంవర్ధక శాఖ నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం తరఫున రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తిరిగి జీవనోపాధిని సాధించుకోవాలని రైతుకు సూచించారు.

# కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు వేదికగా 17 వ రాష్ట్ర మహాసభలు ..




**కార్మిక హక్కులను అనుచడానికి**

**ప్రయత్నిస్తే తిరుగుబాట్లు తథ్యం**

**పరిశ్రమాల్లో స్థానికులకే**

**ఉద్యోగాలు ఇవ్వాలి**

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**సి హెచ్ నర్సింగ రావు**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 13 ( నంది పత్రిక )** దేశంలో, రాష్టంలో కార్మిక హక్కులు హరించుకుపోతున్నాయని వాటి రక్షణకు యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడానికి నంద్యాల లో జరుగు సీఐటీయూ 17 వ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు నిర్వహణను పరిశీలించడాని నంద్యాల కు వచ్చిన ఆయన సోమవారం నంద్యాల సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసు రత్నం, ఏ. నాగరాజు లతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 17 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు నంద్యాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ రాష్ట్ర 17 వ మహాసభలు జరుగనున్నాయన్నారు. ఈ మహాసభల్లో కార్మిక వర్గం పోరాటాలను సమీక్షించి వారి హక్కుల సాధనకై భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటించబోతున్నామని అందుకు నంద్యాల జిల్లా వేదిక కానుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడులు పెరిగాయాన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులతో కలిసి కార్మిక వర్గం పై తీవ్రమైన దాడిని కొనసాగిస్తున్నాయని నర్సింగరావు ఆరోపించారు. కార్మిక హక్కులను పాలక ప్రభుత్వాలు మొండిగా తిరస్కరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి, లేబర్ కోడ్లను అమలు చేస్తూ, 8 గంటల పని దినాలకు బదులుగా 12 గంటల ను అమలు చేస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చట్టాలు తెస్తుందని ఆయన ఆందోళన చెందారు.కార్మిక హక్కులను అనుచడానికి ప్రయత్నిస్తే తిరుగుబాట్లు తథ్యమని కార్మిక పోరాటాల చరిత్ర తెలిరాజేస్తుందన్నారు.. 15 ఏళ్ల నుండి 50 లక్షల మంది షెడ్యూల్ కార్మికుల కనీస వేతనాల పెంపుదల లేదని, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికులు పోరాటాలు చేసిన వారి కనీస వేతనాలు పెంచడానికి పాలకులు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 30 లక్షల మంది కార్మికుల జీవితాలు ప్రశ్నర్థాకంగా మారిందన్నారు. రూ.8 వేల కోట్లు నిధులు ఉన్న వీరి సంక్షేమనికి కేటాయించడం లేదని, హమాలీ కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ప్రభుత్వాలు నిరకరిస్తున్నాయని ఆయన ఆందోళన చెందారు.వీటన్నిటిని వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని నర్సింగరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలుగా లాభల్లో నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను మిట్టల్ కంపెనీ కీ కట్టబెట్టడానికి సిద్ధం చేస్తుందని అర్సలాల్ విట్టల్ కంపెనీ కీ సొంత గనులను సమకూర్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ను బలహీన పరిచడానికి ప్రయత్నిస్తుందన్నారు. దేశ సంపదను భారీ పరిశ్రమలు, గనులను, సముద్ర తీరాన్ని కార్పొరేట్లకు అప్పగించడం పై కార్మికులంత ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.రాయలసీమ ప్రాంతంలో నూతనగా ఏర్పాటు చేస్తున్న పారిశ్రలలోనూ, సిమెంట్ కంపెనీ లలో, గనులలో స్థానికులకు ఉపాధి అవకాశలు కల్పించకుండా బయటి వ్యక్తులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా స్థానికులు పోరాటాలు చేయాలని సీఐటీయూ భావిస్తుందన్నారు. ఈ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని సి హెచ్ నర్సింగ రావు డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని నంద్యాల పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయాన్నారు. 17 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు నంద్యాల లోని ఎన్ జి ఓ కాలనీ లోని కో - ఆపరేటివ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. 17 వ తేదీన ఉదయం 10 గంటకు టెక్క మార్కెట్ యార్డ్ నుండి నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ వరకు భారీ కార్మిక ప్రదర్శన, అనంతరం అక్కడ బహిరంగ సభ ఉంటుందన్నారు. బహిరంగ సభలో ముఖ్యతిథులుగా మాజీ ఎంపీ సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎరమల కరీం, ఉపాధ్యక్షులు కే. హేమలత, కోశాధికారి సాయిబాబా,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఉమా మహేశ్వరరావు, సి హెచ్ నర్సింగరావు సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో 200 పబ్లిషర్స్ లక్ష టైటిల్స్ కలిగిన బుక్స్ తో బుక్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 15 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు శ్రామికోత్సవాల పేరుతో పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు టౌన్ హాల్ లో సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో ముఖ్యతిథులుగా ప్రముఖ కవి రచయిత గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్,ప్రముఖ జానపద గాయకుడు వంగపండి దుశాంత్,మాదల రవి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.కార్యక్రమాల్లో జిల్లా ప్రజానీకం, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.

## బాపురం గ్రామ పంచాయతీ బోర్డు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసిన గ్రామ ప్రజలు,,,



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం బాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ బోర్డు స్థలానికి కబ్జా చేసిన ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అనుచరులపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ ఆఫీస్ ముందు బాపుర గ్రామ వాసి అయిన మోసయ్య అధ్యక్షతన ధర్నా జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ కర్నూల్ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని వారు చేస్తున్న ఆందోళనకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో హాలహర్వి మండల రైతు సంఘం నాయకులు లింగారెడ్డి వీరయ్య రాజు పాల్గొని వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అనుచరులు ప్రభుత్వ స్థలాలను విచ్చలవిడిగా కబ్జాలు చేస్తూ ప్రభుత్వానికి చెందాల్సినటువంటి ఆస్తులను కాజేస్తున్నారు బాపూరం గ్రామపంచాయతీ బోర్డు స్థలమైన 135 సర్వే నెంబర్లులో గల భూమిని కబ్జా చేసి ఇండ్లు నిర్మాణం చేస్తున్నారు సంబంధిత ఎంపీడీవో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు చేసినప్పటికీ ఫిర్యాదుదారులపైనే బైండోవర్ కేసు పెట్టించినటువంటి అధికారులు పంచాయతీ బోర్డు స్థలం కబ్జాకు గురవుతుందని జిల్లా అధికారైన డిపిఓ దృష్టిలో పెట్టినప్పటికీ డిపిఓ స్పందించకుండా కాలయాపన చేస్తున్నారు గట్టిగా నిలదీస్తే కోర్టులో స్టే ఆర్డర్ ఉన్నది మేము ఏమీ చేయలేము అని చేతులు ఎత్తేస్తున్నారు ఈ స్థలం కబ్జా చేయబడిన వారి నుండి లక్షల రూపాయలు డిపిఓ కి ముట్టినాయని ప్రజలు మరియు అధికారులు అనుకుంటున్నారు కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడే వరకు పోరాటం చేస్తామని అవసరమైతే గ్రామ ప్రజలందరినీ సమీకరించి కలెక్టరేట్ దగ్గర నిరాహార దీక్షలు చేస్తామని వారన్నారు ధర్నా అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మేడం కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది డిపిఓ తో మరియు హాలహర్వి మండల తాసిల్దార్ తో కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే మూడు రోజుల లోపు నాకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగినది ఈ కార్యక్రమంలో బాపురం గ్రామ ప్రజలు మరియు సిపిఐ నగర సహాయ కార్యదర్శులు మహేష్ శ్రీనివాసరావు బీసన్న ధనలక్ష్మి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో గుర్తించిన సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి..!



**వేసవిలో సీజనల్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడపబ్యూరో చీఫ్ , ఏప్రిల్ 13నంది పత్రిక :** అర్జీదారుల ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని.. క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి, అక్కడే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, డిఆర్వో మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి శాఖ జిల్లా అధికారితో పాటు ఆయా శాఖల మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి స్థానికంగానే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారుల వినతులను మండల స్థాయిలోనే స్వీకరించి పరిష్కరించాలన్నారు. వేసవి మండుటెండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పెంచాలన్నారు. ా అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు.. ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రతను అధిగమిస్తూ.. ఎక్కడా తాగునీటి కొరత లేకుండా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు, శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని శాఖలు జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు.. అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి.. ఆన్ లైన్ లో కార్యాలయ కరస్పాండింగ్ విధానం మరింత పటిష్టంగా, పారదర్శకంగా సాగాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి**



**అందిన కొన్ని విజ్ఞప్తులు.** కలసపాడుకు చెందిన నెరేళ్ల జయలక్ష్మి.. తన భర్త వెంకట రమణ 2006 నుండి ఉపాధిహామీ పథకంలో ఈసీ గా పనిచేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ తో 2024లో చనిపోయారని, తమ కుటుంబ పోషణ కోసం ఉపాధి/ ఉద్యోగం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కడపకు చెందిన ఎస్. శమా భాను... మాజీ సైనికుడు అయిన తన తండ్రికి ప్రభుత్వం ఇచ్చిన భూమిని వేరేవాళ్ళ అక్రమించికున్నారని... తమకు న్యాయం చేయలన్క్ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. వల్లూరు మండలానికి చెందిన షేక్ కరీమ్ తన ఇద్దరు పిల్లలకి ఆధార్ కార్డులు మంజూరు చేయాలని, అలాగే కుటుంబ సభ్యుల్లో పెద్దలకు ఓల్డ్ ఏజ్ పెన్షన్ వర్తింపజేయాలని పేషన్ పథకాన్ని అర్జీ సమర్పించారు. అన్నమయ్య జిల్లా గాలివీడుకు చెందిన సరస్వతి.. తను రాజంపేటలో బౌూా లో శ్రీూ+ూ గా పని చేస్తున్నానని.. చంటి బిడ్డతో రోజు బస్సు ప్రయాణం ఇబ్బందిగా వుందని.. రాయఛోటికి బదిలీ చేయాలని కోరుతూ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 5) కడప గంజికుంట కాలనీకి చెందిన షేక్ కరీమున్నిసా.. తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసిలు వెంకటేశ్వర్లు, జాన్ ఇర్విన్, డీసీవో వెంకట సుబ్బయ్య, కిరణ్ కుమార్, శివరామిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...



**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 112 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) కస్టమర్ సర్వీస్ పాయింట్ , ఫ్లాట్ బుకింగ్ ల పేరుతో విజయవాడకు చెందిన ఏజెంట్ సతీష్ రెడ్డి నా క్రెడిట్ కార్డును వినియోగించి రూ. 8 లక్షలు తీసుకొని మోసం చేశాడని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కర్నూల్, గణేష్ నగర్ చెందిన వినోద్ కుమార్ ఫిర్యాదు చేశారు. 2) నేను సోలార్ పంపుసెట్ల వ్యాపారం చేస్తున్నాను. ఆదోని కి చెందిన ఒక యూట్యూబ్ ఛానల్ విలేఖరి నన్ను బెదిరించి, నేను మాట్లాడిన మాటలను ఆసరాగా చేసుకుని నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆదోని, పంజరపోల్ కు చెందిన హనుమంతప్ప ఫిర్యాదు చేశారు. 3) కల్లూరు మండలం, గోకులపాడు గ్రామానికి చెందిన హోంగార్డు పుష్పగిరి నాకు హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ . 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, చిదంబరావు స్ట్రీట్ కు చెందిన అశోకమ్మ ఫిర్యాదు చేశారు. 4) ఏజెంట్ల ద్వారా పరిచయమై బెల్లం, చిప్స్ రాయలసీమ ఏరియా కు పంపుతామని చెప్పి మొత్తం రూ. 30 లక్షలు తీసుకొని రూ. 8 లక్షల సరుకు మాత్రమే పంపి, మిగిలిన డబ్బులు ఇవ్వకుండా లేదా, బెల్లశీ , చిప్స్ స్టాక్ పంపకుండా మోసం చేసిన (కర్ణాటక కు చెందిన ఆనంద్ దీపక్)( రాయచోటికి చెందిన కిషోర్ రెడ్డి) వారి పై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కర్నూల్ కింగ్ మార్కెటింగ్ చెందిన ఆనందరావు ఫిర్యాదు చేశారు. 5) ఇద్దరు వ్యక్తులు నా కారును తీసుకొని, బలవంతంగా చెక్కులు, బాండు ల పై సంతకాలు చేయించుకుని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూల్, బాలాజీ నగర్ చెందిన నరసింహులు ఫిర్యాదు చేశారు. 6) కర్నూల్ ఎస్బిఐ ట్రెజరీ బ్యాంకు కు వెళ్లాను . అందులో పని చేసే ఒక ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగి నా యొక్క యోనో యాప్ ను ఇన్ స్టాల్ చేసి ఇస్తామని వ్యక్తిగత వివరాలు (ఏటిఎం, పాన్, ఓటీపీ) తీసుకుని నా ఖాతా నుంచి రూ. 3,540 మోసం చేశారని, బ్యాంక్ మేనేజర్ను సంప్రదిస్తే ఔట్సోర్సింగ్ ఉద్యోగిని తీసివేశామని , నా డబ్బులు నాకు ఇప్పించి న్యాయం చేయాలని కర్నూలు, చంద్రశేఖర్ నగర్ కు చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఉద్యోగి ఆశీర్వాదం ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, రామయ్య నాయుడు, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

# అర్జీలు రీఓపెన్ కానివ్వొద్దు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు నంది పత్రిక....** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలు రీఓపెన్ కానియోద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్యస్‌కు 16 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, ఆర్వో స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో అంగన్వాడి కేంద్రాలకు బియ్యం పంపిణీ చేయాలి.

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.**



**కర్నూలు, నంది పత్రిక.....** జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు బియ్యం సరఫరా సకాలంలో, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు నగరంలోని సివిల్ సప్లై బఫర్ గోదాంను ఆయన సందర్శించి, ప్యాకింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేయబడుతున్న 3 కిలోల మరియు 25 కిలోల బియ్యం ప్యాకెట్ల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్యాకింగ్ విధానం, నాణ్యత ప్రమాణాలు, సరఫరా వ్యవస్థపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 1886 అంగన్వాడి కేంద్రాలకు ప్రతి నెల సరఫరా జరిగే బియ్యం ప్యాకెట్ల తయారీ మరియు పంపిణీలో ఎలాంటి ఆలస్యం లేకుండా సమయపాలన కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ లోపు ప్యాకెట్ల తయారీ పూర్తి చేసి, వెంటనే పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులతో, ప్యాకింగ్ నాణ్యత, తూకం సరైన విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్యాకింగ్ ఏజెన్సీ ను ఆదేశించారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంపొందించడంతో పాటు, ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సమయానికి సరఫరా జరిగితేనే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందుతుందని పేర్కొంటూ, ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీ.ఎం ఎన్. వెంకట రాముడు, సంబంధిత సిబ్బంది మరియు ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో బీసీ గురుకుల ఎంజేపీ విద్యార్థుల ప్రభంజనం

**అభినందించిన ఆర్సిఓ రాజేశం, ప్రిన్సిపాల్ బి.స్రవంతి**




**పఠాన్ చెరు ఏప్రిల్13** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పటాన్ చెరు మండలం లోని చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాల అల్లాదుర్గ్, ఐనోల్, విద్యార్థులు రాష్ట్రస్థాయి లోఅత్యుత్తమ ఫలితాలు సాధించారు.ఎంపీసీ, బైపీసీ గ్రూప్ లలో మంచి మార్కులు సాధించారు.ఫాస్ట్ ఇయర్ లో ఎంపీసీ గ్రూప్ లో విభాగంలో పి. ప్రణీత్ కుమార్ గౌడ్, 443/470 బైపీసీ లో ఆర్.పవన్ 427/440 సిఈసి ఎమ్. నిరంజన్ కుమార్ 448/500 మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ లో 974/1000 ఎమ్. సిద్దార్థ, బైపీసీ లో ఎమ్. శివ కుమార్,819/1000 సిఈసిలో మల్లికార్జున్ గౌడ్, 871/1000 మార్కులు సాధించారు. అల్లాదుర్గ్ లో ఎంపీసీ జె. భాను ప్రకాష్, 447,బైపీసీ లో ఎమ్ జ్ఞానేశ్వర్ 410 రెండవ సంవత్సరంలో జి. శివ కుమార్ 932/1000, బైపీసీ సి ఎచ్ రమేశ్, 410,ఎంపీసీ లో జానుముల శివాజీ 445,సిఈసి లో సిఎచ్ సాయి కృష్ణ, 440 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులు కృషి అధ్యాపకుల మార్గదర్శకత్వంతో సహకారంతో విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ శిల్పి డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్



**నంది పత్రిక:** అంబేద్కర్ తల్లిదండ్రులు బీమా భాయ్, తండ్రి రాంజీసక్ పాల్. వీరిది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా. రాంజీసక్ పాల్ మధ్యప్రదేశ్ లో ఉద్యోగం చేశాడు. అక్కడ "మౌ" అనే గ్రామంలో పద్నాలుగవ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అంబేద్కర్ చిన్నప్పటినుండి పఠనాభిలాషి, ఆలోచనాపరుడు. ఎవరేమన్నా ఎదిరించే ధైర్య సాహసాలు కలవాడు. చదువుకోవడానికి బడికి వెళ్తే దూరంగా కూర్చోబెట్టారు.మంచినీళ్ల కోసం బావి దగ్గరికి వెళ్తే ముట్టరాదన్నారు. ప్రయాణం కోసం బండి ఎక్కితే మధ్యలో దించి అవమానించారు.అయినా ఒడిదుడుకులన్నీ ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందడిగేసి . అనేక అవమానాలు ఎదుర్కొంటూనే 1907 లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు.మరాఠీ రచయిత కేలూస్కార్, గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బహుమతిగా ఇచ్చి అంబేద్కర్ ను ఉన్నత విద్య చదివేందుకు ప్రోత్సహించాడు.ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని బోధించిన బౌద్ధం నుండే స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం అనే విలువైన మాటల్ని గ్రహించానని అంబేద్కర్ ప్రకటించాడు. ఈ అంశాలు ప్రతి ఒక్కరికి లభించిన నాడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించాడు.పుస్తక పఠనాన్ని లండన్ లైబ్రరీలోని గ్రంథాలెన్నింటినో చదివాడు. న్యాయవాద వృత్తిలో ప్రవేశించి ఒకవైపు పేదలందరికీ న్యాయం అందిస్తూనే మరోవైపు అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతి కోసం శ్రమించాడు. ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా నామినేట్ అయి వివిధ సమావేశంలో కమిటీల్లో కీలకపాత్రను పోషించాడు. సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ విద్యకు,అత్యంత ప్రాధాన్యత నిచ్చాడు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ రోజుల్లోనే కాంక్షించిన దార్శనికుడు అంబేద్కర్.తన వంటి వారందరికో సమన్యాయం దక్కాలని శ్రమించిన రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్. ఆయనలోని ఆత్మవిశ్వాసం,నిరా డంబరత, ప్రతిఘటనా చైతన్య, నిరంతర పఠనాభిలాషి,సునీషిత, పరిశీలన. తపన నేటి బాలబాలికలకు,అత్యంత అవసరం. ఆత్మగౌరవానికి ఎనలేని ప్రాధాన్యతమిచ్చిన అంబేద్కర్ గంభీరథ, సున్నితత్వం కలగలిగిన గొప్ప మానవతవాది.ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా. **దేవులపల్లి రమేశ్. సిద్ధిపేట, నంగునూర్.**

# బేతంచెర్ల పట్టణ 2 వ సచివాలయం తనిఖీ.

**నగర పంచాయితీ కమీషనర్ హరిప్రసాద్.**



**బేతంచెర్ల ఏప్రిల్ 13 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అదేశాల మేరకు బేతంచెర్ల- సచివాలయం 2 ను ఆకస్మికంగా సోమవారంనగర పంచాయితీ కమషనర్ డి. హరిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమీషనర్ హరిప్రసాద్ సచివాలయంలో ఉన్నటువంటి ఉద్యోగులకు పలు సూచనలు జారీ చేశారు.ఇందులో భాగంగా పబ్లిక్ కు గవర్నమెంట్ నుండి వచ్చే సేవలను అంద జేయాలని, అటెండన్స్, ప్రభుత్వం నుండి వచ్చే సర్వేలు, వాట్సాప్ గవర్నెన్స్ గురించి మరియు రికార్డ్స్ మెయింటినెన్స్ చేయాలనీ చెప్పారు,ఆఫీస్ వదిలి బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా వారి ప్రణాళికలను రిజిస్టర్ లో రాయాలని మరియి సచివాలయం ల ను పరిశుభ్రంగా ఉంచుకోవలని తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఎస్ ఏ ఏ పి లీగ్ లో బాల అకాడమీ బాలికల ప్రతిభ



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . (నంది పత్రిక ):**బాల అకాడమీ మరొకసంచలనాత్మకమైనటువంటి విజయాన్ని సాధించింది. రాష్ట్రస్థాయి ఎస్ ఏ ఏ పి లీగ్ 2026 జల క్రీడా పోటీ విజయవాడలో 12-4-2026 న నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల అకాడమీ బాలికలు అసాధారణ ప్రతిభ ను చాటుతూ ఈ పోటీలో సిల్వర్ మెడల్ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. కఠినమైన పోటీ వాతావరణం లో ధైర్యం పట్టుదలతో పోరాడి ఈ విజయాన్ని అందుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ పోటీలో బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ లో 8వ తరగతి చదువుతున్న మనోజ్ఞ, షణ్ముఖ ప్రియా, అఫ్రా, ముస్కాన్, జొహ్రాఖాన్, సత్య వైష్ణవి ,శ్రీవిద్య విద్యార్థులు పాల్గొని అసాధారణ ప్రతిభ కనబరిచి నంద్యాల జిల్లాకి మంచి పేరు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా బాల అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత, కరస్పాండెంట్ ఎం. జీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ'మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ గెలుచుకోవడం ఎంతో గర్వకారణం అని ఈ గెలుపుకు సహకరించిన కోచ్ శివ కృషి మార్గదర్శకత్వం మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఇవన్నీ విద్యార్థుల గెలుపుకు మూల కారణమని ప్రశంసించారు.

# కలెక్టర్ చీవాట్లు పెట్టినా మారని అధికారుల తీరు!








**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 13:** పారిశుద్ధం విషయంలో బండి ఆత్మకూరు మండలం నుండి నిత్యం ఫిర్యాదులు వస్తున్నాయి. మీ పనితీరు మార్చుకోండి! ఎన్నిసార్లు చెప్పాలి. ఒకసారి చెప్తే అర్థం కాదా? అని ఈ మాటలు అన్నది ఎవరో కాదు. సాక్షాత్తు మన జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా. కొద్దిరోజుల క్రితమే కలెక్టర్ సంబంధిత మండల ప్రజా పరిషత్ అధికారికి ఫోన్లు చేసి మరి చివాట్లు పెట్టారు. జిల్లా కలెక్టర్ చీవాట్లు పెట్టినప్పటికీ అధికారుల పనితీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. మేమింతే! అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ విషయంలో చాలామంది ప్రజలు సచివాలయం మెట్లు ఎక్కి మరి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఫలితం శూన్యం. డ్రైనేజీలలో పూడుకొని పోయిన మురుగు మట్టిని తొలగించడంలో పంచాయతీ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పారిశుధ్యం విషయంలో అనేక రకాలుగా ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు నుండి ఆసుపత్రికి వెళ్లే రహదారి లో ఉన్న డ్రైనేజీ కాలువలు చాలా మటుకు పూ డికతో పూడిపోయాయని ఫిర్యాదు చేశారు . తగ్గుపటలో ఉన్న కొట్టం వద్ద, తాత్కాలికంగా ఉన్న మంచినీటి తొట్టి వద్ద దాని పక్కన ఉన్న డ్రైనేజీ కాలువలు నిండిపోయి దుర్వాసనలు వెదజల్లుతున్నాయని పేర్కొన్నారు. చిన్న దేవాలయం సమీపంలో గుండా పుల్లయ్య ఇంటి వద్ద డ్రైనేజీ బ్లాక్ అవ్వడం వల్ల మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మఠంపేటలో భూపనిపాటి వెంకట కృష్ణ ఇంటి వద్ద డ్రైనేజీ పడుకొని పోయి మురుగునీరు ఈ ప్రాంతంలో కూడా రోడ్డుకి ప్రవహిస్తుందని పేర్కొన్నారు. కుమ్మరి కుంటలో పాలరాముడు ఇంటి సమీపంలో ఉన్న డ్రైనేజీ కాలువలు కూడా పూ డిపోయాయని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు నుండి గవర్నమెంట్ ఆసుపత్రి మీదుగా తిరుమల పల్లె వెళ్లే మట్టి రోడ్డు అద్వానంగా తయారైందని పేర్కొన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఇళ్లకు తోలుకోవాలంటే నాన్న నరకయాతన పడుతున్నారని, ఈ సమస్యపై గతంలో గ్రామ సభలలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన ప్రయోజనం లేదని పేర్కొన్నారు. గ్రామంలో వీధిలైట్లను మరమ్మత్తు చేయడంలో కూడా అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో బాబు ఇంటి వద్ద ఉన్న వీధి దీపం వెలగడం లేదు. మిలిటరీ పుల్లయ్య ఇంటి వద్ద మెయిన్ బజార్లో వీధి దీపం కూడా వెలుగు ఇవ్వడం లేదు. ఈదుగా వెనకాల సందులో ఉన్న మరో వీధి దీపం కూడా చాలా రోజుల నుండి మరమ్మతులకు నోచుకోవడం లేదని ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో పారిశుద్ధ నిర్మూలన విషయంలో స్పెషల్ ఆఫీసర్ అయిన దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## నిత్యం రద్దీ జనాభావాసలలో పేరుకుపోయిన చెత్త

**ఎక్కడి మురికి నీరు అక్కడే నిలిచి దుర్వాసన వెదజళ్ళుతుంది.**

**మంత్రి నారాయణకు 3వ డివిజన్ ప్రజల కష్టాలు కనపడలేదా..**

**3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి.**



**నెల్లూరు ఏప్రిల్ 13 నందిపత్రిక :** నిత్యం జనాభా రద్దీగా తిరుగుయాడు ప్రదేశాలలో ఎక్కడ చెత్త అక్కడే నిలిచిపోయి నిత్యం దుర్వాసన వెదజల్లుతూ ప్రతి బజారులలో గల సైడ్ కాలవలలో మురికి నీళ్ల అటు ఇటు వెళ్లలేక స్తంభించిపోయి ఆ స్తంభించిపోయిన నీటిమీద దోమలు ఆవాసాలు ఏర్పరచుకొని నిత్యం ప్రజలను కుడుతూ టైఫాయిడ్.. డెంగ్యూ..మలేరియా వంటి వ్యాధులు ప్రెభలుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మూడవ డివిజన్ ప్రజల యొక్క కష్టాలు మంత్రి నారాయణకు కనపడటం లేదని 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర మూడవ డివిజన్ పరిధిలోనిలక్ష్మి నగర్ మెయిన్ బజార్ నందు మెయిన్ కాలవలలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నెల్లూరు వైసీపీ సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మూడవ డివిజన్ వైసీపీ ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సైడు కాలువలలో పేరుకొని పోయిన చెత్తను స్వయంగా వైసీపీ నాయకులు తొలగించడం జరిగింది. అదేవిధంగా గత వారం నుండి దోమల నివారణ మందు పిచికారీ చేసి స్ప్రే చేయడం లో భాగంగా అన్ని బజారులలో దోమల మందు పిచకారి కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా సాధికారత, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు నారీ శక్తి వందన్ సమ్మేళనం

**ఆదోని వన్ స్టాప్ సెంటర్ కు సిబ్బంది నియామకం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**కర్నూలు , నంది పత్రిక.....**మహిళా సాధికారత, అభివృద్ధిని ప్రోత్సహించడం నారీ శక్తి వందన్ సమ్మేళనం ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం విజ్ఞాన్ భవన్, ఢిల్లీ నుండి నిర్వహిస్తున్న నారీ శక్తి వందన్ సమ్మేళనం కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా మహిళలకు సందేశం ఇస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మహిళా నాయకత్వాన్ని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆదోని వన్ స్టాప్ సెంటర్ లో వివిధ ఉద్యోగాల కోసం ఎంపికైన 12 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అందజేశారు. మహిళలపై హింసకు గురైన వారికి సమగ్ర సేవలు అందించేందుకు ఈ నియామకాలు ముఖ్యమని, ఎంపికైన సిబ్బంది వైద్య సేవలు, న్యాయ సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలను బాధిత మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు..వన్ స్టాప్ సెంటర్ లక్ష్యాలను సాధించడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని, తమ విధులను నిబద్ధతతో, కరుణతో, వృత్తి నైపుణ్యంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజయ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, సిడిపిఓలు , సూపర్వైజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వెలుగోడులో 'ఐరన్ క్లబ్' ఫిట్‌నెస్ జిమ్ ఘన ప్రారంభం

**మిస్టర్ ఇస్రార్‌కు యువత ఘన స్వాగతం**



**వెలుగోడు, ఏప్రిల్ 13 (నంది పత్రిక):**ఆధునిక సౌకర్యాలతో 'ఐరన్ క్లబ్' ఫిట్‌నెస్ జిమ్ సోమవారం వెలుగోడు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ జిమ్‌ను ముఖ్య అతిథులు మిస్టర్ ఇస్రార్, ఖాజీ ఉస్మాన్ గని, డా. జాకీర్ హుస్సేన్, ఆరిఫ్, గన్నీ కరీం,ఖాజా, సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా 2023 ఫిట్‌నెస్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన బెంగళూరుకు చెందిన మిస్టర్ ఇస్రార్‌కు వెలుగోడు యువత ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించి ఆయన విజయాన్ని అభినందించారు సెల్ఫీల కోసం ఎగబడిన యువత ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, నేటి యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, రోజువారీ జీవితంలో వ్యాయామం భాగం కావాలని సూచించారు. దృఢత్వంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యం కూడా సమానమైన ముఖ్యమని . ఇలాంటి ఆధునిక సౌకర్యాలతో జిమ్ ఏర్పాటు కావడం వెలుగోడు ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.జిమ్ ఓనర్ మరియు ట్రైనర్ సాదిక్ ఆధ్వర్యంలో ఆధునిక పరికరాలతో, అనుభవజ్ఞులైన శిక్షణతో యువతకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో యువకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఫిట్‌నెస్‌పై ఆసక్తి గల యువత మరియు ప్రజలు ఈ జిమ్ సౌకర్యాన్ని వినియోగించుకొని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ జబీవుల్లా సాబీర్ హుస్సేన్, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల విషయం తల్లిదండ్రులు జాగ్రత్త :

**పట్టణ సీఐ యుగంధర్**



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 13 నంది పత్రిక** వేసవికాలం సెలవుల సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు చెరువులు, బావులలో ఈతకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. బావులలో లోతు తెలియకుండా చిన్నపిల్లలు ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ విషయం పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని టౌన్ సీఐ యుగంధర్ తెలిపారు. విద్యార్థులు ఇళ్లలోనే ఉండి ఆడుకునేలా తల్లిదండ్రులు కట్టడి చేయాలని ఆయన సూచించారు

## మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వార్షికోత్సవ ప్రారంభ కార్యక్రమం-




**కర్నూలు నంది పత్రిక....** ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో భారత పునరుజ్జీవనోద్యమ నాయకులు, గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వార్షికోత్సవ ప్రారంభ కార్యక్రమం స్థానిక గవర్నమెంట్ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐడీఎస్ఓ కర్నూలు నగర కన్వీనర్ ఎచ్. మల్లేష్ అధ్యక్షత వహించగా, ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు వి. హరీష్ కుమార్ రెడ్డి , రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రామశేషయ్య , డా. సుబ్రహ్మణ్యం సార్ పాల్గొని, ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే భారత పునరుజ్జీవన ఉద్యమానికి మార్గదర్శకుడని, కుల వివక్ష, సామాజిక దోపిడీ, నిరక్షరాస్యతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారని తెలిపారు. 1848లోనే విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి మహిళలు, దళితులు, పీడిత వర్గాలకు విద్య అందించేందుకు పాఠశాలలను స్థాపించారని, సావిత్రిబాయి పూలేతో కలిసి సమాజ మార్పుకు కృషి చేశారని పేర్కొన్నారు. నేడు కొత్త విద్యా విధానాల పేరుతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడటం, విద్యా వ్యాపారీకరణ పెరగడం, ఫీజులు అధికమవడం వల్ల సామాన్య ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల కొరత, నిరుద్యోగం, యువతలో పెరుగుతున్న నిస్పృహ వంటి సమస్యలను ప్రస్తావిస్తూ, పూలే ఆశయాల సాధన కోసం విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ూ×ణూా దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్య పరిరక్షణ దినోత్సవంపేరుతో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి కార్యక్రమాలను -2026 ఏప్రిల్ 11 నుండి 2027 ఏప్రిల్ 11 వరకు నిర్వహించనున్నదని, విద్యార్థులు, యువకులు, తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కిల్ ట్రైనర్ రంగస్వామి, ఖాదర్, ూ×ణూా నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి హుండీ లెక్కింపు.

**గత ఏడాది కంటే పెరిగిన హుండీ ఆదాయం.**

**దేవస్థానం అధికారి సాయికుమార్ వెల్లడి.**

**జూపాడుబంగ్లా :ఏప్రిల్ :13: (నంది పత్రిక)** రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి సాయికుమార్ పర్యవేక్షణలో సోమవారం జరిగింది. తర్వాతరు శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి జాతర సందర్భంగా దాదాపు ఆరు లక్షల మంది స్వామివారిని దర్శించుకోవడం జరిగిం దన్నారు. మార్చి 26వ తేదీ న ప్రారంభమైన స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 4తేదీ తో ముగిశాయి. అయితే ఏప్రిల్ 2న తేదీన జరిగిన రథోత్సవ వేడుకలకు లక్ష మంది హాజరై భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 2025వ సంవత్సరం స్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ 11,21,770లు కంటే ఈ ఏడాది జరిగిన జాతర సందర్భంగా రూ 16,11, 871లు రాగా ఆదాయము రూ 4,90,101లు వచ్చినట్లు ఈవో సాయికుమార్ వెల్లడించారు.



## మెయిన్ రోడ్డుపై సంత తొలగింపు ట్రాఫిక్ సమస్యలకు చెక్..

**గ్రామపంచాయతీ చర్యతో సంత లోపలికి ప్రజలకు ఊరట..**



**వెలుగోడు, ఏప్రిల్ 13 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని లిటిల్ ఏంజెల్ స్కూల్ ఎదురుగా సోమవారం నిర్వహించే సంత కారణంగా ప్రధాన రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. ఈ సమస్యను గుర్తించిన వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర వెంటనే స్పందించి, సిబ్బంది రాజేష్‌తో కలిసి చర్యలు చేపట్టారు. వారి ఆధ్వర్యంలో రోడ్డు మీద జరుగుతున్న సంతను పూర్తిగా లోపలికి. మార్చడంతో దీంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయి. స్థానిక ప్రజలు, వాహనదారులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఇలాంటి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని అధికారులు తెలిపారు. పట్టణంలో శాంతి, భద్రతతో పాటు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు కొనసాగుతున్నాయి.

## పొదుపు మహిళలు ఐక్యంగా ఉండి పోరాడాలి..

**ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి.**



**బేతంచెర్ల ఏప్రిల్ 13 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పొదుపు మహిళలు, గ్రూప్ సంఘాల సభ్యులు, విధుల నుండి తొలగించిన బుక్కు కీపర్లు బేతంచెర్ల పట్టణం నందున్న వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిని సోమవారంనాడు కలిసి, తమ ఆవేదనను వెలిబుచ్చారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, వెలుగు ఏపీఎం వ్యక్తి గత కక్షలతో వేధింపులకు గురి చేస్తున్నాడని, రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘం మహిళలు మాజీ మంత్రి బుగ్గనకు వారి వారి సమస్యలతో కూడిన వినతి పత్రం అంద జేశారు.అనంతరం బుగ్గన వారందరితో మాట్లాడుతూ, అందరూ ఐక్యంగా ఉండి,పోరాడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, పొదుపు సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల మండల కేంద్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి





**గోనెగండ్ల సమస్యలపై ప్రభుత్వ వైఫల్యం**
**రైతులను ముంచుతున్న గాజులదిన్నె నిర్లక్ష్యం**
**గోనెగండ్లను పట్టించుకోని ప్రభుత్వం పై కాంగ్రెస్ ధ్వజం**
**జల జీవన్, రోడ్లు, ఆరోగ్యం అన్ని రంగాల్లో ప్రభుత్వ విఫలం**
**డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** గోనెగండ్ల మండల కేంద్రంలో ప్రజలకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ డిమాండ్ చేశారు. సోమవారం గోనెగండ్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా ఖాసిం వలి అధ్యక్షతన, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై మండల రెవెన్యూ అధికారి (యం ఆర్ ఓ ) కి వినతిపత్రం సమర్పించారు. క్రాంతి నాయుడు మాట్లాడుతూ మండలంలో గాజులదిన్నె ప్రాజెక్ట్ పనులలో నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతుండటం, ముంపు ప్రాంతాలలో భూసేకరణ జరగకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని ప్రస్తావించారు. అలాగే గ్రామీణ ప్రజలు ఆరోగ్యం, రవాణా, తాగునీరు, మౌలిక వసతుల లోపంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ప్రధానంగా గాజులదిన్నె ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రభావిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకల సంఖ్య పెంచాలి. కొత్త ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి, అన్ని బస్సు సర్వీసులు ఆపేలా చర్యలు తీసుకోవాలి. గంజళ్ళ రోడ్ నుంచి స్టేట్ బ్యాంక్ వరకు ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు విస్తరణ చేపట్టాలి. జల జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి ఉచిత కొలాయి కనెక్షన్లు ఇవ్వాలి. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్ నిర్మించి మౌలిక వసతులు కల్పించాలి. అంగన్వాడి కేంద్రాన్ని పునరుద్ధరించి మహిళలు, పిల్లలకు సేవలు అందించాలి. ముస్లిం షాదీ ఖానాను పునర్నిర్మించాలి. అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేయడమైనది. ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని క్రాంతి నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం కాశీం వలి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, జిల్లా ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు వీరేశ్ యాదవ్, ఆదోని కాంగ్రెస్ నాయకులు దిలీప్ డోక, సాయినాథ్, యూత్ కాంగ్రెస్ శ్రీనిద్ రాయల్, మంత్రాలయం నాయకులు ఆనందరాజు, ముస్తఫా షబ్బీర్ దేశాయ్, అడ్వకేట్ ఇర్షాద్, రంగన్న రసూల్ , గోనెగండ్ల కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కంసాలి రాజశేఖర్ ఆచారి, గోనెగండ్ల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చు గట్ల నజీర్ ఓబీసీ మండల చైర్మన్ కే శేషాద్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముల్లా ఒసామ, వడ్డే లక్ష్మన్న, వడ్డే రంగన్న, అచ్చు గట్ల ఫక్రుద్దీన్, బేతాళ పెద్ద భాష, పి హసన్ మొదలగువారు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి టిడిపి లక్ష్యం

**శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కాలనీలో డ్రైనేజ్ పనులకు భూమి పూజ**
**అడ్వకేట్ రామకృష్ణ ఆధ్వర్యంలో**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 13** పట్టణ అభివృద్ధి టిడిపి లక్ష్యం అని ఇంద్రానగర్ టిడిపి ఇన్చార్జ్ అడ్వకేట్ రామకృష్ణ అన్నారు సోమవారం పట్టణంలోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కాలనీలో సుమారు 15.5 లక్షలతో డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు చాలా రోజుల నుంచి లక్ష్మమ్మ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య ఎక్కువ ఉండేది అని దాన్నుంచి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు అని అందుకోసం ఈరోజు టిడిపి హయంలో అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వలి, జనసేన నాయకులు రేణువర్మ, సోమప్ప అంజి రాజేష్ చిన్న, మున్సిపల్ ఐవ;ూవ పాల్గొన్నారు

# సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య.**



**బేతంచెర్ల ఏప్రిల్ 13 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 17 ,18 ,19 తేదీలలో జరగబోతున్న సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా, బేతంచెర్ల సిఐటియు కార్యాలయం నందు మహాసభల గోడపత్రికలను సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎస్ ఖాజా బాషా ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నంద్యాల జిల్లా కేంద్రంలో తొలిసారిగా సిఐటియు రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా మండలంలోని సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, కార్మిక చట్టాలను రద్దుచేసి, పెట్టుబడి, భూ స్వామ్య వర్గాల వారికి, కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్లను తీసుకురావడం చాలా దుర్మార్గమని వారు అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకొక్క అడుగు ముందుకు వేసి, కార్మికులు రక్తం ధారబోసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. రాష్ట్రమైనా, దేశమైనా సుభిక్షంగా పరిపాలన కొనసాగాలంటే కార్మిక వ్యవస్థ కృషివల్లనే అభివృద్ధి జరుగుతుంది తప్ప, పాలకుల నిరంకుశ ధోరణితో కాదని వారు అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిఐటియు రాష్ట్ర మహాసభల సందర్భంగా సిఐటియు అగ్ర నాయకులు, మేధావులు తదితరులు రూపొందిస్తున్న ప్రణాళికలను ఆధారం చేసుకుని, కార్మిక హక్కుల కొరకు పోరాటాలు ఉధృతం చేయడానికి కార్మిక రంగం సిద్ధంగా ఉందని వారన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సిఐటియు మహాసభల సందర్భంగా కార్మిక శక్తి నాలుగు దిశలు చాటే విధంగా తరలివచ్చి పాలక ప్రభుత్వాలకు హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఎస్కే భాష, జె. శ్రీనివాసులు, రామచంద్రుడు, వెంకటరాముడు, నారాయణ, మౌలాలి, స్వామి నాయుడు, ధనుంజయుడు, రామళ్లకోట మద్దయ్య, గద్ద గఫూర్, శ్రీరాములు, లోకేష్, మద్దిలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో 95% లక్ష్యం సాధించాలి

**పనితీరు తక్కువగా ఉన్న 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశాలు**
**పీజీఆర్ఎస్‌లో 296, రెవెన్యూ క్లినిక్స్‌లో 164 అర్జీల స్వీకరణ**
**ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం తప్పనిసరి**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13(నంది పత్రిక):-** ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని సకాలంలో, సమర్థవంతంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలలో కనీసం 95 శాతం వరకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను కేవలం ముగించడం కాకుండా, సమస్య మూలాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం అందించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. 95 శాతం పరిష్కార లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా త్వరలోనే 100 శాతం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రీ-ఆడిట్ పురోగతి వివరాలు** ప్రీ-ఆడిట్ ప్రక్రియలో భాగంగా జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన మొత్తం 42,258 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో 30,798 (72.88%) అర్జీలను ప్రీ-ఆడిట్ చేయగా, వాటిలో 27,365 (88.85%) అర్జీలకు సరైన విధంగా పరిష్కారం చూపినట్లు వెల్లడించారు. అయితే 3,433 (11.15%) అర్జీలలో లోపాలు ఉన్నట్లు గుర్తించబడినట్లు పేర్కొన్నారు. ఈ లోపాలను తగ్గించి, పరిష్కారాల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో విశేషంగా పనిచేసిన 10 మంది అధికారులను గుర్తించి కలెక్టర్ అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించిన అధికారులను ఆదర్శంగా తీసుకోవాలని ఇతరులకు సూచించారు. అదే సమయంలో, అర్జీలను నిర్లక్ష్యంగా పరిష్కరించిన లేదా సరైన విధంగా స్పందించని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పీజీఆర్ఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. ప్రజా సేవలో నిర్లక్ష్యానికి తావు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

**పీజీఆర్ఎస్ ద్వారా 296 అర్జీల స్వీకరణ** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పీజీఆర్ఎస్ ద్వారా మొత్తం 296 అర్జీలు స్వీకరించబడ్డాయన్నారు. ఈ అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1)బండి ఆత్మకూరు మండలానికి చెందిన సయ్యద్ జీనత్ బీకు సంబంధించిన భూమిపై సివిల్ కోర్టు ద్వారా తీర్పు వెలువడిన నేపథ్యంలో, రాజారెడ్డి అనే వ్యక్తి ఆ భూమిలో 69 సెంట్లు ఆక్రమించాడని ఫిర్యాదు అందింది. ఈ విషయంపై ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి, హియరింగ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని బండి ఆత్మకూరు తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. 2) జూపాడుబంగ్ల మండలం బన్నూరు గ్రామానికి చెందిన రాణెమ్మ తనకు సర్వే నెం. 751-సి3లో భూమి ఉన్నప్పటికీ, ఆ భూమికి రహదారి (రాస్తా) సౌకర్యం లేకపోవడం, కాలువ సౌకర్యం కూడా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అలాగే పారుమంచాల గ్రామంలో ఉన్న తన భూమికి కూడా ఇలాంటి సమస్యలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జూపాడుబంగ్ల తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. 3) జూపాడుబంగ్ల మండలం పారుమంచాల గ్రామానికి చెందిన సి. సురేష్, సర్వే నెం. 826/2లో 5 సెంట్లు, 826/3లో 5 సెంట్లు, 827/1లో 3.45 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, వాటిని చుక్కల భూమిగా నమోదు చేస్తున్నారని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. ఈ విషయంపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ – భూ సమస్యలకు సమగ్ర పరిష్కారం భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా, వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం అందించే విధంగా ఈ క్లినిక్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్ లు ద్వారా మొత్తం 164 అర్జీలుఽ స్వీకరించబడ్డాయని, వాటిలో...రెవెన్యూ / గ్రామ-వార్డు సచివాలయ సేవలు -5, అడంగల్ సవరణలు - 33, చుక్కల భూములు & 22-ఎ సమస్యలు - 28, అసైన్డ్ భూములు, ఆక్రమణలు -11, రెవెన్యూ కోర్టు / ఆర్ఓఆర్ అంశాలు - 30, సర్వే, రీ-సర్వే సమస్యలు - 48, దేవాదాయ, వక్ఫ్ భూములు - 9 వున్నాయని కలెక్టర్ వివరించారు.

# బత్తలూరులో గడ్డివాములు దగ్ధం

**పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి**





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 13,నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల పరిధిలోని బత్తలూరు గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయి. రాత్రి వేళ ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీగా నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే వైఎస్సార్సీపీ కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకున్నారు. అక్కడ నష్టపోయిన కుటుంబాలను, రైతులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాదంతో జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి బాధితులతో మాట్లాడారు. కాళీభూడిద అయిన పశుగ్రాసం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వైకాపా నాయకులు గంగుల రామిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం చెల్లించండి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జగన్నాథం



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు కలెక్టర్ ఆఫీస్ లో కలెక్టర్ కి రైతు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇచ్చి ఈ విధంగా వివరించడం జరిగింది సూరత్ నుండి చెన్నైకి వెళ్లే ఎక్స్ ప్రెస్ వే-150సీ కర్నూలు జిల్లాలో సుమారు 40 కిలోమీటర్ల మేరా వెళుతోందని. కర్నూలు జిల్లాలోని ఎదురూరు గ్రామం నుండి ప్రారంభమై కర్నూలు జిల్లా కేంద్రం మీదుగా పెద్దపాడు పందిపాడులక్ష్మీపురం **మీదుగా వెళుతుందని. ఇందుకు కావాల్సిన భూసేకరణ జరిగిందని.** భూ నిర్వాసితులకు చెల్లించాల్సిన న్యాయమైన నష్టపరిహారం సక్రమంగా చెల్లించలేదని. గ్రామాల దగ్గర వ్యవసాయదారులు, రైతులు, కూలీలు, మొదలైన వారు రోడ్డుకు కుడి నుండి ఎడమవైపు వెళ్లాలన్నా, ఎడమ నుండి కుడికి వెళ్లాలన్నా వెళ్లడానికి సరైన మార్గాలు లేవుఅని

ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని పెద్దపాడు, లక్ష్మీపురం, పందిపాడు సల్కాపురం మొదలైన గ్రామాల రైతులు, కూలీలు, వెళ్లేందుకు అనుకూలంగా రోడ్డుకు అండర్ బ్రిడ్జి నిర్మించాలని. రోడ్డుకు ఇరువైపులా సర్వీసు రోడ్లు రోడ్డు కిరువైపులా విద్యుత్ దీపాలు వేయాలని. రోడ్డుకు ఇరువైపులా ఉన్న సిమెంట్ దిమ్మెలను తొలగించాలని.

ఇనాం భూములకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని. అలాగే పందిపాడు పెద్దపాడు లక్ష్మీపురం సల్కాపురం గ్రామాలను కలిపే సుమారు నలభై అడుగుల రోడ్డు యధా విధంగా రైతులకు ఉపయోగపడే ఎద్దుల బండ్లు ట్రాక్టర్లు నడిచే విధంగా అండర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ని కోరారు కలెక్టర్ స్పందించి పెద్దపాడు పందిపాడు లక్ష్మీపురం సల్కాపురం గ్రామ రైతులకు ఎక్స్ప్రెస్ హైవే కి సంబంధించిన సమస్యలు లేకుండా చేస్తానని చెప్పడం జరిగింది వినతి పత్రం ఇచ్చిన వారిలో కల్లూరు రైతు సంఘం నాయకులు బి రాముడు శివ నారాయణ కురువ వెంకటేశు కురువ వెంకటస్వామి కురువ సాంబశివుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# బనగానపల్లె నూతన తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



**బనగానపల్లె ఏప్రిల్ 13 నందిపత్రిక** రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతులు కల్పించడంతో తహసీల్దార్ల స్థాయిలో బదిలీలు చోటుచేసుకున్నాయి. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రామిరెడ్డి గారి రాజీవ్ రెడ్డి బదిలీ పై బనగానపల్లెకు రెగ్యులర్ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన బనగానపల్లె నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించే ముందు యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మలు, సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్, వీఆర్వో గోవిందప్ప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయంలో రామిరెడ్డి గారి రాజీవ్ రెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే వీఆర్వోలు సిబ్బంది పూలమాలవేసి శాలువాగప్పి సత్కరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి పదోన్నతిపై హాలహర్వి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఈ పదోన్నతులు, బదిలీలు పరిపాలనా వ్యవస్థలో భాగంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.

# పోషణ పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్13(నంది పత్రిక):–** పోషణ పక్షోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యం, పోషణపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పోషణ పక్షోత్సవాలకు సంబంధించిన గోడప్రచార పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 9 నుండి 23 వరకు పోషణ పక్షోత్సవాలను "క్యాంపెయిన్ మోడ్"లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ, డీఆర్‌డీఏ, మెప్మా (మెప్మా ), పాఠశాల విద్యాశాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖలు భాగస్వాములుగా పనిచేస్తున్నాయని చెప్పారు. సమాజంలో మారుతున్న తరాలైన జనరేషన్ జెడ్, జనరేషన్ ఆల్ఫా, జనరేషన్ బీటా పిల్లల ఆరోగ్యం, పోషణ అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**జంక్ ఫుడ్ ప్రభావం** ప్రస్తుతం పిల్లలు బింగో, లేస్, కుర్కురే వంటి ప్యాకేజ్డ్ జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడుతున్నారని, వీటిలో సోడియం నైట్రేట్, సోడియం బెంజోయేట్ వంటి హానికర రసాయనాలు అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని హెచ్చరించారు. వీటి వినియోగం వల్ల చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, రోగనిరోధక శక్తి తగ్గిపోతుందని తెలిపారు.

**స్క్రీన్ టైమ్ ప్రభావం** పిల్లల మెదడు అభివృద్ధిలో గర్భధారణ నుండి రెండు సంవత్సరాల వరకు ఉండే మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని, మిగిలిన అభివృద్ధి ఐదేళ్ల వయస్సు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ దశలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు చిన్నపిల్లలు అధికంగా మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల పిల్లల్లో మాటల ఆలస్యం, భావోద్వేగ సమస్యలు, ప్రవర్తనా మార్పులు, ఆటిజం లక్షణాలు కనిపించే అవకాశముందని తెలిపారు. కాబట్టి గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల కంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయని అన్నారు.




**కథల ప్రాముఖ్యత** పిల్లల సమగ్ర అభివృద్ధిలో కథల పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దలు కథలు చెప్పడం ద్వారా పిల్లల్లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, భాషా పటిమ మరియు సృజనాత్మకత పెరుగుతాయని చెప్పారు. అంతకుముందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి మాట్లాడుతూ, పిల్లలను ఆరోగ్యంగా పెంచేందుకు జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం ఇవ్వాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి, కథలు చెప్పే పాత సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన పోస్టర్ల ద్వారా ఈ అవగాహనను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

### నివాసాల మధ్యే మురుగునీరు - పందుల సంచారం.. దోమల బెడద

### దుర్వాసన.. దుర్గంధంతో అనారోగ్యం - తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**మహానంది, ఏప్రిల్ 13 (నంది పత్రిక):–** మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక గ్రామంలో నివాస సముదాయాల మధ్య వ్యర్థపు నీరు చేరి మురికి కూపంలా మారింది. గత 5 సంవత్సరాల క్రితం డ్రైనేజీ కాలువలు వేశారు. అదికూడా సగం మధ్య లోనే పూర్తి చేయకుండా నిలిపివేశారు. దీంతో దుర్గంధం, దుర్వాసనలతో నివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మురుగునీటిలో పందులు సంచరిస్తుండటంతో దుర్గంధం పెరుగుతోంది. దోమలు కుప్పలు కుప్పలుగా పెరుగుతున్నాయి. అనారోగ్యం బారిన పడతామని స్థానికులు తీవ్ర ఆందోళ చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సమస్యను పరిష్కరిస్తాం..** ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పవన్ కుమార్ ను వివరణ కోరగా వారు స్థలాన్ని సోమవారం వెళ్లి పరిశీలించామన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



# నీరే సహజ సంపద..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## జల సంరక్షణలో భాగంగా బద్వేలు మండలం చింతల చెరువుకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం

**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13 :నంది పత్రిక** ప్రాణ కోటికి జీవనాధారం అయిన జల సంపదనకు సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రైతులకు సూచించారు. సోమవారం సాయంత్రం బద్వేలు నియోజకవర్గపరిధిలోనిచింతల చెరువు వద్ద ఏర్పాటు చేసిన "జలధార– నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చున్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత" అనే పేరుతో ఏప్రిల్ 6 నుండి జులై 14, 2026 వరకు (100 రోజులపాటు) రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం 4 దశలలో జరుగుతుంది. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని.. నీటి వినియోగదారుల సంఘాలు, గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలన్నారు. జలాధార కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమంగా చెన్నంపల్లె చెరువు నుండి బయనపల్లెకు రెండు మీటర్ల మేర స్లూఈజ్ కాలువనా కాలువ ద్వారా నీటిని అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. బయనపల్లె చెరువు నుండి.. ఈ ప్రక్రియ ద్వారా చెన్నంపల్లి చెరువు నుండి బయనపల్లి చెరువుకు ఒక పది రోజుల్లో నీటిని చేరవేసే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో సారవంతమైన ఉన్నాయని.. ఉద్యాన పంటల దిగుబడులతో మార్కెట్లో కనీసం రెండు లక్షల నుంచి 5 నుంచి 6 లక్షల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. రైతులకుంటాయంతో పాటు రైతుకు స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా ఉద్యాన పంటల సాగుతో అత్యంత లాభదాయకంగా రైతులు దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఒకవైపు నీటిని పొదుపుగా వాడుకుంటూనే, మరో వైపు భూగర్భ జలాలను భవిష్య తరాలకు భద్రంగారైతు ఆలోచనలో మార్పు వస్తేనే లాభాల బాటలో నడవగలడన్నారు. రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ.. ఆదాయంలో స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అని ఉద్యన పంటల సాగువైపు మక్కువ చూపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సలహాలు ఇచ్చారు. సీజన్లకు అనుగుణంగా, కాలానికి అనుగుణంగా పంటలను మార్పు చేసుకోవాలన్నారు. చెరువులు గ్రామాల సహజ సంపద అని.. చెరువులలో నీరు గ్రామంలో ప్రతి ఒక్కరి స్థిరఆస్తి అన్నారు. ప్రతి గ్రామంలోను రైతులు, వారి జలఆధారం, వారి పంటల సాగు, నీటి వినియోగంపై దృష్టి సారించాలన్నారు. రానున్న ఖరీఫ్ సీజనుకు పంటల సాగుకు సన్నద్ధం అవ్వడంలో భాగంగా.. 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో ఇంకా 80 రోజుల సమయం ఉందని, ఈ లోపు అన్నిరకాల సదుపాయాలను కల్పించుకునేందుకు.. సంబందిత అధికారులు, సిబ్బంది రైతులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. ఉద్యాన పంటలకు అత్యంత అనుకూలమైన నేలలు రాయలసీమ ప్రాంతంలో ఉన్నాయన్నారు. బంగారం లాంటి ఈ నెలల్లో బంగారం లాంటి పంటలు పండించే అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో జలాధార కార్యక్రమం ద్వారా మన పరిసరల్లోని మన చెరువులకు జలకళను సంతరించుకునే అవకాశాలను మనమే సమకూర్చుకోవలన్నారు. కాబట్టి వ్యవసాయ సాగులో ప్రధాన పంటగా అధిక నీటిని ఖర్చు చేసే వరికి బదులు.. అతితక్కువ నీటి ఖర్చుతో ఉద్యాన పంటల సాగును విస్తరింపజేయాలని కోరారు. సూక్ష్మ నీటి సాగు విధానాలను అవలంభిస్తూ బంగారు దిగుబడులను అందించే.. ఉద్యాన పంటలు పండించేందుకు రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సలహాలిచ్చారు. ఈ 80 రోజుల్లో స్థానిక చెరువులు, స్లుయిజ్ కాలువలు, పిల్ల కాలువలు, పంట కాలువలను పటిష్టం చేసుకుని చెరువులను జలాధార కార్యాక్రయం ద్వారా జల పుష్టికరం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, డ్వామా, డీఆర్డీఏ పిడీలు అదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, గ్రౌండ్ వాటర్ డిడి మురళీధర్, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు రితేష్ రెడ్డి, సాగునీటి సంఘాల సభ్యులు, ఇరిగేషన్ అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 95 ఫిర్యాదులు...

### చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.....

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**నంద్యాల క్రైం, ఏప్రిల్13(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 13-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**ఫిర్యాదులలో కొన్ని....** 1). మా ఇద్దరి కుమారులు మమ్మల్ని మోసగించి మా ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకుని మా యొక్క యోగక్షేమాలు చూడకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్నాం మాకు న్యాయం చేయండని ఆత్మకూరు టౌన్ ఇందిరానగర్ కు చెందిన యోహాన్ మరియు అంకమ్మ లు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 2). రాబోయే సంవత్సరంలో నీ కుమార్తె చనిపోతుందని ఆత్మకూరు పట్టణంలో చేతబడులు, గుప్త నిధులు తీస్తానంటూ జీవనం సాగించే షేక్. నజురున్ నన్ను భయభ్రాంతులకు గురిచేసి పూజలు చేయాలని నా వద్ద నుండి భారీ మొత్తంలో బంగారము, వెండి, డబ్బులు తీసుకుని నన్ను మోసం చేసిందని, తీసుకున్నవి తిరిగి ఇవ్వమని అడిగితే నాపై నిందలు వేస్తూ నన్ను అవమానాలకు గురిచేస్తుందని నాకు న్యాయం చేయండని ఒక బాధితురాలు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3). నా యొక్క ఏపీ 39ఎల్ డబ్ల్యూ 0608 నంబర్ గల ట్రాక్టర్ ఇంజన్ ను రిపేరింగ్ నిమిత్తం ఆటోనగర్ లో ఉన్న వీరేష్ కు ఇచ్చాను కానీ అతను నాకు తెలియకుండా నా ట్రాక్టర్ ఇంజన్ వేరే వారికి అమ్మివేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. నాయందు దయ ఉంచి నాకు న్యాయం చేయండని గడివేముల మండలం కొరటమద్ది గ్రామానికి చెందిన లక్ష్మీరామిరెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# మంత్రాలయం సిఐ గా దస్తగిరి బాబు



**మంత్రాలయం , ఏప్రిల్ 13,మనం న్యూస్ :–** మంత్రాలయం నూతన సిఐగా దస్తగిరి బాబు సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు , బాల్య వివాహాలు అరికట్టేందుకు , మంత్రాలయం క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అంతకుముందు రాఘవేంద్ర స్వామి దర్శించుకున్నారు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున , మాధవరం ఎస్ఐ విజయకుమార్ లు శాలువా కప్పి పుష్పగుచ్చ ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రాలయం పోలీసులు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న రామాంజులను కడప జిల్లా పులివెందుల ట్రాఫిక్ సిఐ బదిలీ చేశారు. వారి తో పాటు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ , మల్లికార్జున , మురళి రెడ్డి , కానిస్టేబుల్ సోమశేఖర్ , పరమేష్ , ఆంజనేయులు , రామకృష్ణ , శ్రీ రాములు , రంగస్వామి , తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . (నంది పత్రిక ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ముందస్తుగా మండల పరిషత్ మోడల్ ప్రైమర్ స్కూల్ రాయమాల్పురం నందు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ను కేవలం కొన్ని వర్గాలకే పరిమితం చేయడం దురదృష్టకరమని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక అసమానతలు మరియు జాతి,కుల వివక్ష కోసం అందరికీ మేలు చేశారని అలాగే ఓటు అనే వజ్రాయుధాన్ని భారత పౌరులకు అందించారని ప్రపంచమే ఆయన మేధస్సును మెచ్చుకుందని తెలిపారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై టీచర్ ఓబయ్య పడిన పాట అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత అన్నపూర్ణాదేవి, సత్యవతమ్మ,జీ. ఓబయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జన గణన పకడ్బందీగా జరగాలి

### తహసీల్దార్ కె రమాదేవి



**మంత్రాలయం , న్యూస్ ;–** ఖచ్చితమైన లెక్కలతో జన గణన జరగాలని తహసీల్దార్ కె. రమాదేవి సూచించారు. సోమవారం స్థానిక రామచంద్ర నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల సమావేశ భవనంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జన గణన పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జనగణన ను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఫీల్డ్ ట్రైలర్లు ప్రాణేశాచారీ ప్రభాకర్ లు మాట్లాడుతూ జనగణ కార్యక్రమం అనేది ఎంతో ఉన్నతమైనదని భారతదేశ ప్రణాళికలు అన్నీ కూడా ఈ గణన మీదే ఆధారపడి జరుగుతాయని ఈ కార్యక్రమాన్ని ఎంతో కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమురేటర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఈసారి వర్షాలు తక్కువే: నైరుతి రుతుపవనాలపై ఐఎండీ తొలి అంచనా

దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు, ప్రజలు ఎదురుచూస్తున్న 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ శాఖ (×వీణ) తన తొలి విడత అంచనాలను సోమవారం విడుదల చేసింది. ఈ ఏడాది వర్షాలు సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని, దీర్ఘకాలిక సగటు (ఞూూ)లో సుమారు 90 నుంచి 95 శాతం మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి చందా

**బనగానపల్లె ఏప్రిల్ 13నందిపత్రిక** యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానమునకు అవుకు మండలం, చెన్నంపల్లి గ్రామ వాస్తవ్యులు నాగేశ్వర రెడ్డి దంపతులు రూ.10116/- లు విరాళంను ఆలయ చైర్మన్ బండి మౌళేశ్వర రెడ్డి మరియు ఆలయ ఈవో పాండురంగారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.



# వీబీ జీ రామ్ జీ కింద కూలీలకు 100 శాతం పనులు కల్పించాలి

## నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**వీబీ జీ రామ్ జీ కింద కూలీలకు 100 శాతం పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎంపిడిఓ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్, హౌసింగ్, జలధార - జలహారతి, వీబీ జీ రామ్ జీ (ఎదీ-+ =ూవీ +) తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ (ఎదీ-+ =ూవీ +) కి సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో పత్తికొండ, హాలహర్వి, మద్దికెర లాంటి మండలాలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటున్నాయని, కోసిగి మండలం మాత్రం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 3 రోజులలో కూలీలకు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రాకపోతే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కోసిగి ఎంపిడిఓ ను ఆదేశించారు. 140 గ్రామ పంచాయతీలలో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఓీవీమీ) యాప్ ద్వారా కూలీల అటెండెన్స్ లేదని, 3 రోజుల తర్వాత కూడా ఇదే విధంగా ఉన్నట్లైతే ఫీల్డ్ అసిస్టెంట్ ల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క గ్రామ పంచాయతీ కూడా జీరో అటెండెన్స్ ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. ఎండాకాలం కాబట్టి కూలీలు పని చేసే ప్రదేశంలో ఖచ్చితంగా షేడ్, నీళ్లు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా సదుపాయాలు లేవనే ఫిర్యాదులు రాకూడదన్నారు. కూలీలు పని చేసే సమయం ఉదయం 6 నుండి 10 గంటల వరకు పెట్టుకోవాలన్నారు. అదే విధంగా ఉదయం 6 గంటలకు కూలీలు పని చేసే ఫోటోలు, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ ఆఫీసర్ లు, టెక్నికల్ ఆఫీసర్ లు హాజరు అవుతున్నారో లేదో కంట్రోల్ రూమ్ నుండి మానిటర్ చేసుకోవాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. గత వారం రిపోర్ట్ చేసిన లేబర్ సంఖ్యకు మరియు జనరేట్ అయిన పర్సంటేజీకి మధ్య వ్యత్యాసం ఉందన్నారు. తప్పుడు లేబర్ రిపోర్టింగ్ చేయకుండా, ఎంతమంది పనికి వచ్చారో అంతమంది వివరాలను మాత్రమే ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు త్వరలోనే ముఖ్యమంత్రి గారితో సమీక్ష ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి గారు నియోజకవర్గాల వారీగా ర్యాంకులు ఇస్తారన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కేవలం వారి శాఖ పరమైన కార్యక్రమాలే కాకుండా, నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులను పర్యవేక్షించాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులందరూ తమ నియోజకవర్గాల బడ్జెట్, తలసరి ఆదాయం , మరియు అభివృద్ధి సూచికలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జలధార - జలహారతి కార్యక్రమంలో భాగంగా మండలాల్లో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్ని పనులు గుర్తించారు? ఆ పనుల వివరాలు ఏమిటి? ఒక్కవేళ సర్ ప్లస్ నీళ్లు (అదనపు నీరు) ఏవైనా ఉంటే, వాటిని వేరే వాటికి మళ్లించే పనులు ఏవైనా గుర్తించారా? అని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల వారీగా ఈరోజు సాయంత్రం లోపు పనుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసి రేపటి నుంచి పనులు మొదలుపెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ వారీగా ఏ చెరువు నుండి ఏ చెరువుకు నీరు వెళ్తుంది, చెక్ డ్యామ్‌లు మరియు అదనపు నీరు వెళ్లే మార్గాల వివరాలు, నీటి ప్రవాహ దిశను సూచించే బాణం గుర్తులు, క్యాచ్‌మెంట్ ఏరియా వివరాలు మ్యాప్‌లో ఉండే విధంగా సిద్ధం చేయాలని



కలెక్టర్ ఆదేశించారు. తాను గ్రామానికి వచ్చినప్పుడు ఎవరినీ అడగాల్సిన అవసరం లేకుండా, మ్యాప్ చూడగానే పనుల వివరాలు మరియు నీటి కనెక్టివిటీ అర్థం కావాలన్నారు.హౌసింగ్ కి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించడంలో పురోగతి తక్కువగా ఉందని, కౌతాళం మండలంలో పని దినాలు బాగా కల్పించారని, కోసిగి మండలం మాత్రం చాలా వెనుకబడి ఉన్నారన్నారు. సంబంధిత అంశంలో పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్షన్3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో 2 వేల 522 ఇళ్లలో నిర్మాణ లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఖూ× సూచికలలో భాగంగా ఈ సంవత్సరానికి 9,430 ఇళ్ల లక్ష్యం నిర్దేశించబడిందన్నారు. మొదటి త్రైమాసికంలో 2,350 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ప్రణాళిక ప్రకారంగా రూఫ్ లెవెల్ లో ఉన్న వాటిని మొదటిగా పూర్తి చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మిగిలిన ఇళ్లను కూడా రూఫ్ లెవెల్ కి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజినీర్ లను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహా రెడ్డి, డీఆర్డీఏ పిడి రమణారెడ్డి, పిజిఆర్ ఎస్ నోడల్ అధికారి దీప్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 167 కానాల, రైతు నగరం రైతులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి:



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 13 ( నంది పత్రిక )** రైతులు,కార్యకర్తలు,ప్రజలు కష్టాల్లో ఉంటే స్పందించే కుటుంబమే భూమా కుటుంబం.నంద్యాల,ఆళ్లగడ్డ ప్రాంతాల్లో గతంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా భూమా నాగిరెడ్డి,భూమా శోభా నాగిరెడ్డి వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉండేవారు.ప్రధానంగా రైతులు అధిక సంఖ్యలో పత్తి,మిరప,జొన్న పంటలు కు వాడే విత్తనాలు వేసి పంట దిగుబడి రాక నష్టపోయే రైతులకు అండగా నిలబడి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి న్యాయం చేసేవారు.ఆ కోవకే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆయన వద్దకు వచ్చే వారందరికీ న్యాయం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే 167ఖ నంద్యాల టు జమ్మలమడుగు రోడ్డు విస్తరణలో భాగంగా కానాల , రైతునగరం రైతులు ఈ రోడ్డు వలన మాకు చాలా నష్టం జరుగుతుందని, ఈ రోడ్డు విస్తరణ కూడా చిన్నచిన్న రైతుల పొలం నుండి వెళ్తుంది అని భూమా దృష్టికి తీసుకొని వచ్చారు.గత ప్రభుత్వంలో ఈ రోడ్డు విస్తరణ కూడా రియల్ ఎస్టేట్ వారికి అనుకూలంగా ఈ అలైన్మెంట్ రూపొందించారనీ పేర్కొన్నారు. అక్కడ పాత రస్తాను కలుపుకొని వెళ్తే రైతులకు కొంతవరకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నీ కలిసి వారి యొక్క సమస్యను వివరించడం జరిగినది. ఈ విషయంపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మారెడ్డి రైతులకు న్యాయం జరిగే వరకు ఎంతవరకైనా సరే నేను వెళ్తాను అని ఈ విషయంపై ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని కానాల , రైతు నగరం రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.రెండు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఉపాధ్యాయులకు గాయాలు

### - ఒకరి పరిస్థితి విషమం - మరొకరికి స్వల్ప గాయాలు





**కొత్తపల్లి - నందిపత్రిక :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఉపాధ్యాయుడు గాయాల పాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలకు వెళ్తే మండలంలోని శివపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న ఖాజా మొహిద్దిన్, షహీన్ షా అనే ఇద్దరు ఉపాధ్యాయులు ప్రతిరోజు ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వచ్చేవారు. సోమవారం యధావిధిగా పాఠశాల విధులకు వస్తున్న సమయంలో శివపురం గ్రామ శివారులో ఉన్న జమ్ములమ్మ దగ్గర గొర్రెల మందను తప్పించబోయి కింద పడిపోయారు. దీంతో ఉపాధ్యాయులు ఇద్దరు ద్విచక్ర వాహనం నుంచి కింద పడిపోయారు అయితే ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరొక ఉపాధ్యాయుడు ఖాజా మొహిద్దిన్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఖాజా మొహిద్దిన్ అనే ఉపాధ్యాయుడు కు అత్యంత ప్రమాదకరంగానే ఆరోగ్యం ఉన్నట్లు వైద్యులు తెలిపారు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నాగరాజు



**నంది పత్రిక బ్యూరో....** అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ఎంపీ బస్తిపాటి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు...ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ఎంపీలు రాష్ట్రపతి తో భేటీ అయ్యారు... ఈ కార్యక్రమంలో సహచర ఎంపీ లతో కలిసి పాల్గొన్న ఎంపీ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్ట బద్ధత కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసినందు ఆమెకు ధన్యవాదాలు తెలియజేసారు..ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని రాష్ట్రపతి ముర్ముకి ఎంపీ వివరించారు...

## భావిపల్లె లింగన్న మనవరాలి వివాహ రిసెప్షన్: నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఈ రుద్రఫణి గౌడ్



**నంది పత్రిక - ప్యాపిలి** ప్యాపిలి మండలానికి చెందిన ప్రముఖ నాయకులు భావిపల్లె లింగన్న మనవరాలి వివాహ రిసెప్షన్ వేడుక సోమవారం రాత్రి భావిపల్లె గ్రామంలో జరిగింది. ఈ శుభకార్యానికి రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తనయుడు, యువ నాయకులు కేఈ రుద్రఫణి గౌడ్ హాజరయ్యారు. వారు నూతన దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేఈ కుటుంబానికి,భావిపల్లె కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,వెంకట రమణాచారి,శేష్ ఫణి గౌడ్ ప్రసాద్, రామాంజినేయులు,ఆర్.ఇ.నాగరాజు,కృష్ణయ్య,గోపాల్, సుంకన్న పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 13 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో ఖాళీగా ఉన్న 21 అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు సీడీపీఓ తేజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ ప్రాజెక్టులో 21 అంగన్వాడీ ఆయాలు దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారులు వయస్సు 21 ఏళ్లనుంచి 35 ఏళ్ల వరకు ఉండాలని అన్నారు. ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ 10వ తరగతి పాసై ఉండాలని దరఖాస్తులను ఈనెల 24వ తేదీ సాయంత్రం లోపల ఇవ్వాలన్నారు.

## స్టేడియం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి.

### కమిషనర్ ఎన్. మౌర్య.




**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** నగరపాలక సంస్థ పరిధిలోని గొల్లవాణిగుంట లోని క్రికెట్ స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గొల్లవాణిగుంటలో ఏర్పాటు చేసిన క్రికెట్ స్టేడియం, పరిసరాలను సోమవారం మధ్యాహ్నం ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న రోడ్డు డివైడర్ల మధ్యలో మొక్కలు ఏర్పాటు చేసి అందంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ,శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులకు దరఖాస్తులు.

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 13 (నంది పత్రిక):** ఆళ్లగడ్డ ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు పరిధిలోని పలు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన వివాహిత మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సి.డి.పి.ఓ. ఒక ప్రకటనలో తెలిపినట్లు సూపర్వైజర్ రషీదా బేగం తెలిపారు. ఇందులో రుద్రవరం మండలానికి సంబంధించి వెలగలపల్లి (ఎస్.సి. గ్రూప్ 2), చిన్నయ్యస్వామి చెంచుగూడెం (ఎస్.టి), తిమ్మనపల్లి (ఎస్.సి. గ్రూప్ 3), ముత్తలూరు-2 (బి.సి-ఎ), దాసరపల్లి (ఎస్.టి), మరియు ఎస్. తాండా (ఎస్.టి) గ్రామాల్లో ఈ ఖాళీలు ఉన్నాయని, అభ్యర్థులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 01.07.2025 నాటికి 21 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు తమ విద్యార్హత, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలపై స్వయంగా సంతకం చేసి (సెల్ఫ్ అటెస్టేషన్), ఈ నెల 14 నుండి 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆళ్లగడ్డలోని సి.డి.పి.ఓ. కార్యాలయంలో సమర్పించాలని సూపర్వైజర్ తెలిపారు.

## ఒంటిమిట్ట సిఐగా వి శ్రీహరి బాధ్యతలు



**కడప బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13 నంది పత్రిక** కడప జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి శ్రీహరి సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన వి శ్రీహరి మాట్లాడుతూ కర్నూలు జిల్లా అనంతపురం జిల్లా చిత్తూరు జిల్లా కడప జిల్లాలలో ఎస్సైగా సీఐ గా పనిచేసినట్లు. సుప్రసిద్ధ క్షేత్రమైన ఒంటిమిట్ట రామాలయం స్టేషన్కు సిఐ గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. పవిత్రమైన ఒంటిమిట్ట రామాలయా క్షేత్రానికి భక్తులు తరలి రావడం జరుగుతుంటుందని. భక్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అసాంఘిక కార్యకలాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎక్కడ రాజీ పడే ప్రసక్తి ఉండదన్నారు. ప్రజలు అందరూ తమ బాధ్యతగా సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ చేరుకున్న ఆయనకు ఎస్సైలు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు.

### కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 18 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా ఇందిరా మైదానం వద్ద టెంకాయల వ్యాపారం చేస్తూ వ్యర్థాలు అక్కడే వేయడంతో దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, గాజువీధిలోని మా ఇంటి గోడను పగలగొట్టి నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, లక్ష్మీపురం వద్ద విద్యుత్ తీగలమీద చెట్టు కొమ్మలు పడి ప్రమాదకరంగా ఉంది పరిస్కరించాలని, అక్కారం పల్లి వద్ద పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని, లక్ష్మీపురం కూడలి అన్నపూర్ణ హోటల్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, హీరోహోండా షోరూం వద్ద రోడ్డు బాగుచేయాలని, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద చెట్లు ఎక్కువగా ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## స్త్రీ శక్తి సమాన హక్కుల సాధన పై అవగాహన

**బనగానపల్లెఏప్రిల్ 13నందిపత్రిక** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత అధ్యక్షతన స్త్రీ శక్తి మహిళా సాధికారతపై విద్యార్థులను చైతన్యవంతం చేయడం, సమాజంలో సమాన హక్కుల ప్రాముఖ్యతను తెలియజేయడం అనే కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళల రిజర్వేషన్ బిల్లు మహిళల రాజకీయ సాధికారతకు దోహదపడే గొప్ప నిర్ణయమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బలమైన ఆధారమని వివరించారు.కార్యక్రమంలో మహిళల రిజర్వేషన్ బిల్లు, 2023 తక్షణ అమలు అవసరాన్ని వివరించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాల ప్రభావాన్ని వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని మహిళల హక్కులు, లింగ సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు.విద్యార్థులు కూడా మహిళల గౌరవం, భద్రత, సమానత్వం కోసం తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విద్యార్థులు మానవహారాన్ని ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. జి. నీతమ్మ, డా. జె. వసుందరమ్మ, శ్రీమతి ఎ. కౌసల్యాదేవి, శ్రీమతి సి. వరలక్ష్మి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నంద్యాలలో వడ్డే ఓబన్న విగ్రహంకు స్థలం ఇవ్వాలి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . (నంది పత్రిక ):**నంద్యాలలో వడ్డే ఓబన్న విగ్రహంకు స్థలం ఇవ్వాలని మంత్రి కి,కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పిసి వెంకటసుబ్బయ్య హరిపోతుల మంజుల సుబ్బరాయుడు వడ్డ జనార్ధన్ వడ్డే గోపాలు ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్ బాల నరసింహుడు తదితరులు అన్నారు.స్వాతంత్ర సమరయోధులు రేనాటి వీరుడైన వడ్డే ఓబన్న విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదో ఒక ప్రధాన సర్కిల్లో ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి స్థలపరమైన అనుమతి ఇవ్వాలని కోరారు.జనవరి 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని గుర్తించిందన ఆ దిశగా ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలన్నారు.ప్రభుత్వం పరంగా స్థలం కేటాయిస్తే విగ్రహంకు నిర్మాణరంగమంతా వడ్డెర సంగం తరఫున నిర్వహించుకుంటామని తెలపడం అయింది.వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటామని కమిటీ సభ్యులు పీసీ వెంకటసుబ్బయ్య హరిపోతుల మంజుల సుబ్బరాయుడు వడ్డ జనార్ధన్ వడ్డే గోపాలు ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్ వడ్డే ఓబన్న వారసుడు ఆరవతరం వడ్డే బాల నరసింహుడు పాల్గొన్నారు.







# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్, 13(నంది పత్రిక):–** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాల్లో పెండింగ్ ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో "స్వర్ణ గ్రామం – స్వర్ణ వార్డ్" పై సంబంధిత అధికారులను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, డ్వామా పిడి సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి యునిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మిగిలిపోయిన వివరాలైన విద్యార్హతలు, మొబైల్ నెంబర్లు, నైపుణ్య శిక్షణ మరియు అనుభవం వంటి వివరాలను సేకరించి, మూడు నాలుగు రోజులలోపు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ–కేవైసికి సంబంధించి దాదాపు 70 వేల మంది పెన్షనర్లకు ఆధార్ మరియు మొబైల్ నంబర్ అంతేంటికేషన్ ద్వారా తంబ్ ఇంప్రెషన్ లేదా ఓటీపీ ఉపయోగించి ఈ–కేవైసి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల బయోమెట్రిక్ కు సంబంధించి 5 నుంచి 15 ఏళ్ల లోపు వయసున్న వారు సుమారు 56 వేల మంది విద్యార్థులకు మ్యాన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్ (మండటరీ బయోమెట్రిక్ అప్డేట్ ) పూర్తి చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ అవసరమైన సేవలను అందించాలన్నారు. ప్రజల్లో సచివాలయ సేవలపై సానుకూల దృక్పథం (పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్) 90% కంటే ఎక్కువగా ఉండాలని, ప్రస్తుతం ఇది 70% మాత్రమే ఉన్నందున, తక్కువ రేటింగ్ ఉన్న సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జలధార పథకానికి సంబంధించిన పనులన్నింటినీ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ఈ ప్రక్రియను ఇరిగేషన్ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు.

# పేరుకుపోయిన భూ సమస్యలు...

### పరిష్కార దిశలో తహసిల్దారు




**చాగలమర్రి ఏప్రిల్ 13నంది పత్రిక** మండలంలోని వివిధ గ్రామాలలో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన భూ సమస్యలను నూతనంగా విధుల్లో చేరిన తహసిల్దార్ ఫణీంద్రుడు యుద్ధ ప్రాతిపదికన పరిష్కార దిశలో రికార్డులను పరిశీలించి సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో వచ్చిన ఫిర్యాదులకు స్పందించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పరిష్కరించుటకై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చిన అర్జీలను పరిశీలించారు. రేషన్ కార్డులు కొరకు, పొలాలకు వెళ్లే రాస్తా, రికార్డులలో తప్పులతడకగా నమోదైన భూములు ఇంటి స్థలాలు, భూముల ఆక్రమణలు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఆన్లైన్లో నమోదు కార్యక్రమాలు, పట్టా భూముల్లో దౌర్జన్యంగా ఆక్రమించడానికి సాగు చేస్తున్న వారిపై వచ్చిన అర్జీలను పరిశీలించారు. గతంలో పనిచేసిన ఇన్చార్జి తహసిల్దార్ నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో పలు సమస్యలు పేరుకుపోయాయని రైతులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, పంచాయతీరాజ్ ఇంజనీర్ కొండారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ, వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడుకుందాం

### -జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసింవల్లి



**కాశినాయన ఏప్రిల్ 13 (నంది పత్రిక ):** తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసిం వల్లి విజ్ఞప్తి చేశారు. సోమవారం కాశినాయన మండలంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల,బాలాయ పల్లె నందు హెచ్.ఎం పల్లా దస్తగిరి బాబుతో కలిసి బడి ఈడు పిల్లల ఇళ్ల వద్దకు వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.నాడు నేడు, తల్లికి వందనం, డిజిటల్ బోధన వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. పేదింటి బిడ్డలను ప్రభుత్వ బడికి పంపితే ఆ విద్యార్థికి అవసరమైన అన్ని సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. ఐ.ఎఫ్.పి బోర్డులతో బోధన ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటులో ఉందన్నారు. విద్యార్థుల హాజరు తగ్గితే తల్లికి వందనం పథకానికి అనర్హులన్నారు. విద్యార్థులను ప్రతిరోజు బడికి పంపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఖాసింవల్లి పిలుపునిచ్చారు. పేదింటి బిడ్డలు ప్రతిరోజు బడికి వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొంది అభివృద్ధి బాటలో పయనించాలని ఆయన కోరారు.

# డాక్టర్ అంబేద్కర్ చిత్రం





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . (నంది పత్రిక ):** నంద్యాలకు చెందిన మాణిక్యరావు ఒక ప్రైవేట్ బ్యాంక్ లో పని చేస్తున్నాను.డాక్టరు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మేకులతో డాక్టర్ అంబేద్కర్ చిత్రం ను డ్రాయింగ్ ను దాదాపు 3గంటల సమయం పాటు చేశారు.అంబేద్కర్ మీద ఉన్న అభిమానం తో ఆయన దళితులకు చేసిన ఎన్నో మేలులకు మరి ముఖ్యం గా ఓటు హక్కు కల్పించడం వాళ్ళ వారికి నచ్చిన నాయకుని ఎన్నుకోవచ్చు. దళిత బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో మంచి పనులు ఆయన చేసినాడు.భారతరాజ్యంగ నిర్మాత న్యాయవాది రాజకీయ వేత్త ఇలా ఆయన మన దేశంకు ఎన్నో మంచి పనులు చేశారన్నారు.ఆయన అంటే ఎనలేని గౌరవం ప్రేమ ఇష్టం. నా డ్రాయింగ్ ద్వారా అభిమానంను తెలియ జేశారు.

# టీడీపీ కార్యకర్త మృతదేహానికి నివాళి



**మంత్రాలయం , న్యూస్ :–** మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో టీడీపీ కార్యకర్త బోయ నరసింహులు సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మెన్ ఎన్. రామకృష్ణరెడ్డి గ్రామానికి చేరుకొని బోయ నరసింహులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ఆర్థిక సాయం చేసి , పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ , పిల్లలకు చదువుకు అన్ని రకాల సహయకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాగమ్మ , టీడీపీ యువ నాయకులు పవన్ కుమార్. , వీరారెడ్డి , గోపాల్ లింగప్ప , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహోబిల లక్ష్మి నృసింహుడి వసంతోత్సవాలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 13నంది పత్రిక** ప్రముఖ శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం, అహోబిలం వసంతోత్సవాలు సందర్భంగా దిగువ అహోబిలం లో ఈరోజు ఉదయం శ్రీ ప్రహ్లాదవరదునికి ఉభయ నాచియర్ లకు సుగంధ ద్రవ్యములతో నవ కళశ తిరుమంజనం జరిగినది సాయంత్రం విశేష పూల మాలలతో ఉత్సవము నిర్వహించడం జరిగినది ఈ ఉత్సవాలలో ముద్రకర్త కిడాంబి వేణుగోపాలన్, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ పార్థసారథి , మనియార్ సౌమ్యనారాయణన్ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ ఆశయాల సాధన జాతి కార్యాచరణ కావాలి

### -అంబేడ్కర్ మాట మన బాట కావాలి

**నంది పత్రిక:** భారత గణతంత్ర ప్రదాతభారత రాజ్యాంగ నిర్మాణ సారథి రాజనీతి దురంధరుడుఅణగారినవర్గాలగొంతుకైఅవమానాలచీకటినిచీల్చినసూర్యుడై జ్ఞానమే ఆయుధంగా సమర శంఖం పూరించాడు.బానిస సంకెళ్లుతెంచిఅస్పృ శ్యతమహమ్మారిని ఎదిరించినపోరాటయోధుడుబడుగుబలహీనవర్గాలఆశాజ్యోతి చైతన్య శక్తి అంటరాని కులంలో పుట్టి అపర మేథావిగా రాణించిన అంబేద్కర్ మాట మన బాట కావాలికులం పేరునసమాజంకుళ్ళిపోవద్దుకులమనేవటవృక్షాన్నికూకటివేళ్లతోపెకిలించాలి.అంటరానితనంవ ద్దుకులమతరహితసమాజమే ముద్దుమతం మనిషికోసమే కాని మనిషి మతం కోసం కాదు.మానవత్వం కంటే గొప్ప మతం ఏదిలేదంటాడువివక్షతఅస్పృశ్య పేదరిక రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రగతిశీల పాలన కార్యచరణకుప్రభుత్వాలుపూనుకోవాలిసాంఘిక దురాచారాలను సమాధి చేసి సమసమాజ స్థాపనకు కలలు కనిఉజ్వల భవిష్యత్తు భారత్ కై మేథస్సును దారబోసిన విజ్ఞానఖనిఅంబేద్కర్ ప్రపంచంలోనేఅతిపెద్దలిఖితరాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ సమాన హక్కులు సమాన అవకాశాలు ఉన్న సమాజం కోసం కృషి చేసిన సామాజిక తత్వ వేత్త అంబేద్కర్.అంబేద్కర్ ఆశించినపీడిత వర్గాల విముక్తిమహిళా సాధికారత అణగారిన వర్గాల హక్కులరక్షణ సామాజిక ఆర్థిక న్యాయ కల్పనకు ప్రభుత్వాలు పాటు పడాలిప్రగతి పురోగతిపథంలో ప్రజలభాగస్వామ్యంతోఅన్ని వర్గాల అభివృద్ధియే ప్రభుత్వ విధానం కావాలి.సామాజిక న్యాయం ప్రజలకు చేరువ కావాలి భారత రాజ్యాంగాన్నిరూపొందించి సమానత్వ సాధనేలక్ష్యంగాకోట్లాది మందిగుండెల్లోజయభీం నినాదంతో నవ భారతానికి ప్రాణంపోసిన చైతన్య ప్రదాత అంబేద్కర్ఓటు హక్కు ఆయుధంతోరాజ్యాంగం ముందు అందరూ సమానులే అనినినదించిసామాన్యుని సార్వభౌమున్ని చేసిన ఆధునిక ప్రజాస్వామ్య రూపశిల్పి అంబేద్కర్ఎస్సీ 'ఎస్టీ' బిసి 'మహిళ వెనుకబడిన వర్గాల రాజకీయ చైతన్య ప్రదాతఅంబేద్కర్.అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికారంలో బహుజనుల మహిళలవాటాపెరగాలిచట్టసల్లో బీసీమహిళరిజర్వేషన్స్ అమలుచేసిప్రజాస్వామ్యపరిపుష్టికిపాటుపడాలిభారతగణతంత్రఘనతనుప్రపంచానికిచాటాలిన ోటుకుఓటునుఅమ్ముకోవద్దునీతి నిజాయితీ వంతులకే పట్టం కట్టాలిపార్టీ పిరాయింపుదార్లను ఓటుతోఓడించిబుద్ధిచెప్పాలి.రాజకీయపార్టీలుఎన్నికల్లో ఉచితాలకుస్వస్తి పలకాలి.నేర రాజకీయాలకుచరమగీతం పాడాలి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో అధికారం న్యాయం సమ పంపిణీ జరగాలి.సామాజిక న్యాయం నెరవేరాలి సామాజిక

సమరసత వర్ధిల్లాలి.అంబేద్కర్ స్మరణ ప్రభుత్వాలకు పౌర సమాజానికి ప్రేరణ కావాలి.అంబేద్కర్ జయంతి వర్ధంతి ఉత్సవాలు అలంకారఆర్భాటాలు కాకుండా దళిత పేద తాడితపీడిత వర్గాల అభివృధికి నూతన దిశ దశ కావాలి.అంబేద్కర్ ఆశయాల సాధనే ప్రభుత్వాల కార్యాచరణ కావాలి అంబేద్కర్ స్మరణ అభివృధికి ప్రేరణకావాలి ముందడుగుకు మార్గం కావాలిఅంబేద్కర్ మాటే పౌరసమాజం బాట కావాలి.చదువుకోండి

సంఘటితం కండి పోరాడండి అనే అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణే కర్తవ్యంగా ప్రభుత్వంపౌరసమాజంఉద్యమించాలి.నేదునూరి కనకయ్యఅధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం,తెలంగాణ వికాస వేదిక ,తెలంగాణ ఎడుకేషన్ ఫోరం,సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక ,మాజీ కరెస్పాండెంట్ ,జస్టిస్ కుమారయ్య లా కాలేజీ

**(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్జస్టిస్ కుమారయ్య 1969 1971) కరీంనగర్**

# మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది, ఏప్రిల్ 13, (నంది పత్రిక ):–** మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ సేవను ఆలయ వేదపండితులు,అర్చకులు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అలంకార మండపంలో శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆశీనులు గావించి,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఒంటరి వృద్ధురాలిపై దాడి రోకలిబండతో బాదిన దుండుగులు

కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు మండల కేంద్రంలో జరిగిన దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లోకి చొరబడి ఓ వృద్ధురాలిపై రోకలిబండతో దాడి చేసి, ఆమె బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండల కేంద్రంలో నివసిస్తున్న ఓ వృద్ధురాలు తన ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. ఆ సమయంలో ఆమెపై అకస్మాత్తుగా దాడికి పాల్పడ్డారు. దాడికి రోకలి బండను ఉపయోగించినట్లు సమాచారం. ఈ దాడిలో వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. దాడి సమయంలో ఆమె అరుస్తూ సహాయం కోరినప్పటికీ, దుండగులు ఆమె బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. వాటి విలువ ఎంతన్నది పూర్తిగా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనలో వృద్ధురాలి తలకు తీవ్ర గాయాలైనట్లు వైద్యులు తెలిపారు.

# ఎల్ ఎల్ సీ కాలువ(ఎంఐ ట్యాంకు)కు నీటిని విడుదల చేయాలని వినతి .



**మంత్రాలయం న్యూస్:** మంత్రాలయం, పెద్దకడబూరు మండలాల్లోని ఎల్ ఎల్ సీ(ఎంఐ ట్యాంకు) కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి / మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ఎమ్మిగనూరు పట్టణంలోని ఎల్ ఎల్ సీ ఈఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి. వి. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దాయన వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడి, వైఎస్సార్సీపీ నేత లు వై.ప్రదీప్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఎల్ ఎల్ సీ కాలువ సమీపంలోని రైతులు రెండవ పంటను సాగు చేయడం జరిగింది. కావున వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో ఎప్పుడు నీటి కుండలా ఉండే విధంగా చర్యలు తీసుకుని ప్రత్యక్షంగా, పరోక్షంగా తాగు, సాగునీటి ని అందజేయడం జరిగింది. అదే తరహా లోనే రెండో పంటకు నీటిని విడుదల చేశారో అదే విధంగా ఈ ఏడాది కూడా ఎల్ ఎల్ సీ నీటిని విడుదల చేసి అన్నదాతలకు అండగా నిలవాలని కోరారు....

# మా స్థలం మాకు ఇప్పించి న్యాయం చేయండి సార్.

### తహశీల్దార్ కార్యాలయం వద్ద బాధితుల ఆవేదన

### విచారించి న్యాయం చేస్తామన్న తహసీల్దార్ శ్రీనివాసులు



**నందికొట్కూరు ఏప్రిల్ 13 (నంది పత్రిక ) :** శాతనకోట గ్రామంలో ఉన్న మా స్థలాన్ని వేరే వాళ్ళు కబ్జా చేయాలని చూస్తున్నారని మా స్థలం మాకే ఉండేలా చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు తహసీల్దార్ శ్రీనివాసులును బాధితులు చిన్న పూల నాయక్, అతని భార్య శివమ్మ బాయ్ లు కోరారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన పి జి ఆర్ ఎస్ లో చిన్న పూల నాయక్, అతని భార్య కలిసి తమ స్థలం తమకే ఉండేలా న్యాయం చేయాలని పిజి ఆర్ ఎస్ లో గ్రామ మాజీ సర్పంచ్ జనార్దన్ గౌడ్ తో కలిసి తహసీల్దార్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు తహసీల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. మా గ్రామంలో సర్వే నంబర్ 304/ఏ లో ప్లాట్ నెంబర్ 25 లో 3 సెంట్ల స్థలం మాకు గతంలో ఇచ్చారని అయితే వేరే వాళ్ళు కొందరు మా స్థలం కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారులు స్పందించి మా స్థలాన్ని కాపాడాలని కోరారు. తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని మా భర్త వృద్ధాప్యంలో పడి అనారోగ్యంతో బాధపడుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా స్థలాన్ని మాకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా ఈ స్థలం విషయం ఇంకా విచారిస్తున్నామని, ఎవరికి పట్టా ఉంటే వారికే కేటాయిస్తామని పేర్కొన్నారు.

# ఈ నెల 16 నుండి ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు నిర్వహించాలి.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు దక్కించుకున్న అందరూ ఈ నెల 16నుండి దుకాణాలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు పొందిన వారికి సోమవారం సాయంత్రం కమిషనర్ తాళాలు అందించి దుకాణాల నిర్వహణ నియమాలను తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈట్ స్ట్రీట్ నందు దుకాణాలు పొందిన అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించాలని తెలిపారు. మీకు కేటాయించిన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. దుకాణ దారులు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగించరాదని, అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తెలిపారు. 24గంటలు సిసి కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం, ప్రజాస్వామ్య చైతన్యం.

### సబ్ రిజిస్ట్రార్ జి భాలసుబ్రహ్మణ్యం.



**శిరివెళ్ల :–(నంది పత్రిక)** సమాచార హక్కు చట్టం పై ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికి అవగాహన చైతన్యం అవసరమని సబ్ రిజిస్టర్ బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో సోమవారం సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ సమాచారం కోసం పౌరులు చేసుకున్న విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడాన్ని సమాచార హక్కు చట్టం 2005 తప్పనిసరి చేసిందన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నిధుల వ్యయం, మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈసీలు, దస్తావేజు నకలు, ఓల్డ్ రిజిస్టర్ ఎంట్రీలు, ఆన్లైన్ రికార్డులు, తదితరుల వివరాల కోసం సమాచారాన్ని త్వరగా శోధించడం కోసం పౌరులకు సమాచార హక్కు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పనితీరులో పారదర్శకతనూ జవాబుదారీతనాన్నీ ప్రోత్సహించడం, అవినీతిని నిరోధించడం, ప్రజాస్వామ్య పరిపాలనలో ప్రభుత్వం మరింత జవాబుదారీగా సేవలు అందించేందుకు ఈ చట్టం ఒక పదునైన సమాచార సాధనంగా ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు అవగాహన కలిగేలా చేయడంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె పద్మనాభం జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి ఆఫీస్ సబార్డినే కుమారిదేవి సిబ్బంది మరియు పౌరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన సేవలు అందించే దిశగా చర్యలు చేపట్టాలి

**ప్రజల సమస్యలకు ఇచ్చే పరిష్కారం వారు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం & స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువ, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఈరోజు పి.జి.ఆర్.ఎస్‌లో 160 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌లో 38 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, అధికారులు అందిన ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా వ్యవహరించి, నిర్ణీత గడువులోపుగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారం నాణ్యతతో ఉండి, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యను లోతుగా అర్థం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్‌లో అందిన అర్జీలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



**అందిన ఫిర్యాదులు కొన్ని ఇలా..** కాళ్ల మండలం బొండాడ గ్రామానికి చెందిన మందపాటి వెంకటేశ్వర్లు తన కుమారుడు తనను ఇంటి నుండి వెళ్లగొట్టాడని, తన భూమిని తిరిగి ఇప్పించి నివాసానికి అవకాశం కల్పించాలని కోరారు. ఆకివీడు మండలం ఆకివీడుకు చెందిన చిప్పల ధనలక్ష్మి తన భర్త మరణించినందున భీమా సొమ్ము మరియు వితంతు పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు.

భీమవరం పట్టణం రాయలం వినాయకుడి గుడి తోట ప్రాంత నివాసితులు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గుల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని, హై వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అత్తిలి మండలం ఊరదాల పాలెం గ్రామానికి చెందిన ఊరదళ్ళ సుబ్బారావు వీధులు ఇరుకుగా మారుతున్న నేపథ్యంలో ప్రహరీ గోడల నిర్మాణాలను తొలగించాలని కోరారు.

పాలకోడేరు మండలం గరగపర్రుకు చెందిన పాల పెద్దింట్లు వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సిలికాన్ వ్యాలీ కి ధీటుగా క్వాంటం వ్యాలీ

**మార్కుల కోసం కాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకోడానికి పోటీ పడండి**

**తల్లితండ్రులు, విద్య చెప్పిన గురువులకు గౌరవం తీసుకువచ్చేలా తమ క్యారెక్టర్ ను తీర్చిదిద్దుకోవాలి**

**విద్యతో పాటు నైపుణ్యం శిక్షణ ఇచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం**

**- రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



**ఏలూరు/ భీమడోలుబ్యూరో చీఫ్ , ఏప్రిల్, 13నంది పత్రిక :** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సిలికాన్ వ్యాలీ ని ధీటుగా 'క్వాంటం వ్యాలీ ' ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో నెలకొల్పుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. భీమడోలు లోని సోమవారం జరిగిన శ్రీ మాధురి జూనియర్ కాలేజీ, ఒకేషనల్ కళాశాల 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్ గా రూపుదిద్దేందుకు గూగుల్, అసెంచర్, టాటా వంటి దిగ్గజ సంస్థలతో రాష్ట్రంలో 'క్వాంటం వాలీ' టెక్నాలజీ ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. గతంలో ఉన్నత విద్య పేదవారికి అందని ద్రాక్ష వంటిదని, కానీ కూటమి విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదన్నారు. విద్యపై దృష్టి కేంద్రీకరించడం మాత్రమే విద్యార్థుల వంతు అని, వారి ఉన్నత విద్యకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం వారికి అందిస్తుందన్నారు. విద్యతో పాటు యువతకు నైపుణ్యం శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మార్కుల కోసం కాకుండా తమలో జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు కృషిచేయాలన్నారు. విద్యతోపాటు విద్యార్థులు నైతిక ప్రవర్తన నేర్చుకోవాలన్నారు. తమను కన్న తల్లితండ్రులు, విద్య చెప్పిన గురువులకు గౌరవం తీసుకువచ్చేలా తమ క్యారెక్టర్ ను తీర్చిదిద్దుకుని ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. చెడు మార్గం ప్రారంభంలో కొంత సంతోషాన్ని ఇచ్చినా, భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థి దశలో మంచి మార్గంలో వెళితే ఉన్నత స్థానం శాశ్వతంగా వారి స్వంతమవుతుందన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించేలా ఒత్తిడి లేని విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ప్రతిభ ఉన్న ఎప్పుడూ అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు తాము కోరుకున్న స్థాయికి చేరాలంటే విద్యార్థి దశలో విద్యపైనే దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ మండలంలో కూడా ఇంటర్నెట్ ప్రొవైడర్స్ ని అభివృద్ధి చేయాలనీ ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యపై దృష్టి పెట్టి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ప్రతీ విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ కర్రే ప్రేమ్ కుమార్, స్థానిక ప్రముఖులు కె. పెద్దిరాజు, డి.ఎస్. గిరి, పుల్లారావు, ప్రసాద్, రామ్ తులసమ్మ, శాస్త్రి, రాంమూర్తి, కృష్ణకుమారి, ఉమామహేశ్వరరావు, మూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను మంత్రి పార్థసారధి అందజేశారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చేలా మార్గనిర్దేశం చేయాలి

**పిల్లలకు సాంప్రదాయ ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు, ఫాస్ట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్ వినియోగానికి దూరంగా ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎనిమిదవ పోషణ పక్వాడ 2026 కార్యక్రమ అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఏప్రిల్ 9 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం ఏప్రిల్ 23 వరకు కొనసాగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషకాహార స్థితిని మెరుగుపరచడం, పోషణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అని పేర్కొన్నారు. పిల్లల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక, సామాజిక వికాసానికి కూడా మంచి అలవాట్లు అవసరమని ఆమె అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ విలువలు, సంప్రదాయాలను సహజంగా అవలంబిస్తారని తెలిపారు. కథలు వినడం, అనుభవాలను పంచుకోవడం ద్వారా పిల్లల మానసిక అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, వారితో కలిసి ఆటలు ఆడించడం ద్వారా మొబైల్ ఫోన్లు, టెలివిజన్ వినియోగాన్ని తగ్గించవచ్చని సూచించారు. చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, క్రమబద్ధమైన జీవన విధానంపై శిక్షణ ఇవ్వాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయ ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఫాస్ట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. అందువల్ల పిల్లలకు వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని అందించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి పోషణ మరియు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోషణ పక్వాడలో భాగంగా పోషకాహార ప్రదర్శనలు, అవగాహన ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, తల్లుల కోసం ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పోషణ సేవలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో పోషకాహార లోపం నివారణకు చర్యలు తీసుకొని, అందరికీ సమతుల ఆహారం అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జి.గీతాబాయి, గ్రామ వార్డు సచివాలయ అధికారులు, డ్వామా పీడీ డా. కె.సి.హెచ్ అప్పారావు, డి.ఎస్.ఓ ఎన్. సరోజ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు




# మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపు లక్ష్యంగా "నారీ శక్తి వందన్ సదస్సు"

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** ఈ సదస్సులో భాగంగా ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో కలిసి వర్చువల్ గా కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి దేశ అభివృద్ధికి కీలకమని, మహిళల శక్తిని గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం మరియు దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సదస్సు ద్వారా మహిళలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి మరియు వ్యాపార అవకాశాలపై మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేలా ప్రోత్సహించాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, పట్టణ స్థాయిలలో ఈ కార్యక్రమాలను నిర్వహించి, ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో భాగంగా విజయవంతమైన మహిళలను సన్మానించడం, ఆరోగ్యం, పోషణ, విద్య, ఉపాధి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే మహిళలు ప్రభుత్వ పథకాల లబ్ధిని సులభంగా పొందేలా ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సమాజంలో వారి పాత్రను మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె.శివ పార్వతి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, నోడల్ అధికారి విజయలక్ష్మి, ఈవో సుజాత, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణకుమారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్పరాణి, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ఎన్.సరోజ, వివిధ శాఖల అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఆక్వా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ఆక్వా రైతుల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆక్వా రంగ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మత్స్యశాఖ అధికారులు, ఆక్వా రైతు అసోసియేషన్లు, ఆక్వా రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో బ్రాకిష్ వాటర్ ఆక్వా కల్చర్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వ మత్స్యశాఖ చీఫ్ సెక్రటరీ అభిలాష్ నిఖి ఈనెల 16వ తేదీన భీమవరం సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ సందర్శన నేపథ్యంలో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షేత్రస్థాయి ఇబ్బందులను ముందుగా తెలుసుకుని, వాటిని చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆక్వా రైతులు మరియు అసోసియేషన్ల ప్రతినిధులు పలు ముఖ్య సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎగుమతి దారులు ధరలు తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారని, ఫీడ్ కంపెనీలు ధరలను పెంచుతున్నాయని తెలిపారు. అదనంగా, ప్రతి 11 నెలలకు ఒకసారి మత్స్యశాఖ జారీ చేసే లైసెన్స్ రుసుమును తగ్గించాలని, ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కల్పించాలని, నాన్-ఆక్వా భూముల్లో చెరువులు తవ్వుకునేందుకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పందిస్తూ, జిల్లా పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డి.శ్రీనివాస్, పశ్చిమగోదావరి జిల్లా ప్రాన్ ఫార్మర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తులసి రాంబాబు, కార్యదర్శి సుబ్బరాజు, మొయ్యేరు నీటి సంఘం అధ్యక్షులు రామచంద్ర రాజు, ఆక్వా రైతులు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనదారులు "పారిశ్రామిక మార్గదర్శక కేంద్రం"ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక** కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే పీజిఆర్ఎస్‌కు సమాంతరంగా "పారిశ్రామిక మార్గదర్శక కేంద్రం" (ఇండస్ట్రియల్ ఫెసిలిటేషన్ డెస్క్ ) ను జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరింత ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నూతన పరిశ్రమలను స్థాపించాలనుకునే పారిశ్రామికవేత్తలు, యువకులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పూర్తి స్థాయి మార్గదర్శకత్వం, అవసరమైన సూచనలు, సలహాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ఈ కేంద్రం ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (మీవీజుం) కు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ఈ డెస్క్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ప్రారంభించిన మొదటి రోజే ఆరు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందిన దరఖాస్తుల్లో కొయిర్ పరిశ్రమలు, యాక్టివేటెడ్ కార్బన్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నట్లు వివరించారు. పరిశ్రమల స్థాపనకు ఆసక్తి గల వారు లేదా సంబంధిత సందేహాలు ఉన్న వారు జిల్లా పరిశ్రమల శాఖను సంప్రదించి అవసరమైన మార్గదర్శకత్వం పొందాలని, మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9959256522ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు

**- ఐదుకోట్ల ఆంధ్రుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.**

**- రైతుల త్యాగ ఫలితమే అమరావతి**

**- పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న రాష్ట్రపతి**



**ఢిల్లీబ్యూరో చీఫ్ ఏప్రిల్ 13నంది పత్రిక :** ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్రకు దేశ ప్రథమపౌరురాలు సాక్షి సంతకం కావడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన బిల్లుకు దేశమంతా ఒక్కటై మద్దతు ఇవ్వగా, రాజముద్ర వేసి అమరావతికి శాశ్వతత్వం కల్పిస్తూ శాసనం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆంధ్రులు జేజేలు పలుకుతున్నారు. మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి అని ఆంధ్రజాతి సగర్వంగా తల ఎత్తి చాటేలా చారిత్రక అమరావతి రాజధాని చట్టంపై సంతకం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు రాష్ట్రపతి భవన్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. విభజనతో కోలుకోని విధంగా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని, రాజధాని లేని రాష్ట్రంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని గుర్తించి.. ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా అమరావతిని రాజధానిగా నిర్ణయిస్తూ చట్టం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగారికి ఆంధ్రజాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతి చరిత్ర-సంస్కృతి-రాజధానిలో పూర్తయిన నిర్మాణాలు, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్ ప్రకారం మొత్తం నిర్మాణాలు పూర్తయితే అమరావతి రాజధాని ఎలా ఉంటుందో సూచించే ఊహాచిత్రాలు, పర్యావరణహిత నిర్మాణ విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని ఎంపీలతో కలిసి లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతి కి శంకుస్థాపన చేసింది ప్రధాని నరేంద్ర మోదీ, 2024 లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమరావతి పనులు పునః ప్రారంభించింది ప్రధాని నరేంద్ర మోదీ అని రాష్ట్రపతికి వివరించారు.

**రైతుల త్యాగ ఫలితమే అమరావతి** రాజధాని ఏర్పాటు కోసం చంద్రబాబు గారి పిలుపుతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాల భూములు రైతులు త్యాగం చేశారని, గత పాలనలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు పెట్టినా, శాంతియుతంగా రాజధాని కోసం ఉద్యమించారని రాష్ట్రపతికి లోకేష్ వివరించారు. కోట్లాది ప్రజల కోరిక అయిన అమరావతి చట్టం తన హయాంలో రూపొందడం సంతోషంగా ఉందని, రైతులు రాష్ట్రంపై ప్రేమతో రాజధాని నిర్మాణం కోసం తమ భూమిని ఇచ్చారని రాష్ట్రపతి రైతుల త్యాగాలను కొనియాడారు. పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని ఆయన దూరదృష్టితో రాష్ట్రాన్ని, రాజధాని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని, రాజధాని పనులు నిర్విఘ్నంగా కొనసాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.

## క్రీడా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయం.

### కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):**కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో గల మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు ద వే ఆఫ్ సాల్వేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో పంపిణీ చేయగా, పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా సోమవారం పాఠశాలలో అందజేశారు. తదనంతరం ఇంటర్మీడియట్ మండల టాపర్ గా నిలిచిన రామ్ చరణ్, హేమ, ఉషశ్రీ, రక్షిత లను సన్మానించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ చదువులో ముందుండి కుటుంబానికి, గ్రామానికి, దేశానికి మంచి పేరు తేవాలని, విద్యార్థులు వేసవి సెలవుల్లో ఈత కోసం చెరువుల వద్దకు వెళ్లవద్దని, క్రమశిక్షణతో ఇంటి వద్ద ఉండి చదువుకోవాలని, ఎండ అతి తీవ్రంగా ఉంది కనుక ఇంటి దగ్గరే ఉండాలని, క్రీడలో కూడా విద్యార్థులు ఉన్నత స్థాయికి రావాలని, చదువు, క్రీడలు విద్యార్థులకు మంచి మార్గదర్శకంగా ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, మీరు కూడా ఇతరులకు సేవ చేసే గుణాన్ని అలవరపరుచుకోవాలన్నారు. ద వే ఆఫ్ సాల్వేషన్ మినిస్ట్రీ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గండి శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెద్దగోని రవి, వేముల శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాంబాబు, ప్రిన్సిపల్ పరిమి నవీన్, రవి, పిఇటి లలిత, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జలియన్ వాలాబాగ్ అమరవీరులకు జోహార్లు.




**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):**కేసముద్రం మండలం జ్యోతిరావు పూలే సెంటర్లో సోమవారం ఎంసిపిఐయు అనుబంధ ఎఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో జలియన్ వాలాబాగ్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13న రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ, దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న ఉద్యమ కార్యకర్తలు సైఫుద్దీన్, సత్యపాల్ అరెస్టులను నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ లోని అమృత్ సర్ లో జలియన్ వాలా బాగ్ పార్కులో పంజాబ్ ప్రజల నూతన సంవత్సరం బైశాకి ఉత్సవాల సందర్భంగా సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ ఆర్.ఇ.హెచ్ దయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి చెందిన గూర్ఖా, పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టుముట్టి కాల్పులు జరిపినట్లు తెలిపారు. జలియన్ వాలాబాగ్ పార్కుకు మూడువైపులా భవనాలను చుట్టుముట్టి ఒకవైపు మాత్రమే గేటు తెరిచి ఉంచి బ్రిటిష్ పాలకులు, తన మిల్ట్రీతో జలియన్ వాలాభాగ్ పార్కులో సమావేశం అవుతున్న ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండ్ల సామాగ్రి అయిపోయేంత వరకు కాల్పులు జరిపారన్నారు. పార్కులో ఉన్న బావిలో ఆత్మరక్షణకు ప్రజలు దూకి చనిపోయారని, కాల్పుల్లో సుమారు 379 నుంచి 1500 మంది ప్రజలు మరణించినట్లుగా, 1200 మంది గాయపడినట్లుగా ఆనాటి సమాచార మాధ్యమాల ద్వారా తెలిసిందన్నారు. జలియన్ వాలాబాగ్ దురాగతానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా ఎంసిపిఐయు కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమమును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లందాసు పుష్ప, ఈదునూరి బుచ్చమ్మ, వల్లందాసు ఊర్మిళ, కొంగర పద్మ, వల్లందాసు భాగ్యమ్మ, బర్ల అనసూర్య, గడ్డం భూలక్ష్మి, వల్లందాసు రేనా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు విగ్రహ శుద్ధి, దీపారాధన.

**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా నివాళు లర్పించారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలు నీటితో శుద్ధి చేసి, పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీపాంజలి కార్యక్రమంలో విగ్రహం వద్ద కొవ్వొత్తులు, దీపాలు వెలిగించి బాబాసాహెబ్‌కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, మండల నాయకులు లెంకలపెల్లి శ్రీనివాస్, వెలిశాల్ సవీన్, సింగంశెట్టి మధుకర్, బెజ్జం సురేష్, మండల బిజెపి ముఖ్య నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్ లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న సిఐ సత్యనారాయణ.

**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):**మూర్ఛ వచ్చి పడిపోయిన వ్యక్తిని కేసముద్రం సిఐ తన వాహనంలో ఆసుపత్రికి పంపి మానవత్వం చాటుకున్న ఘటన సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద చోటు చేసుకుంది. రైతు వేదికలో మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో భద్రత విషయమై హెల్మెట్ ధరించాలి, మద్యం తాగి వాహనాలు నడపొద్దు అన్న విషయంపై సిఐ సత్యనారాయణ మాట్లాడుతున్న సమయంలో మున్సిపల్ సిబ్బంది మంగీలాల్ అనే వ్యక్తి మూర్ఛ వచ్చి పడిపోగా తన వాహనంలో ఆ వ్యక్తిని హాస్పిటల్ కి తరలించారు.



## పట్టణంలో డైసి చిన్నపిల్లల ప్రైవేట్ క్లినిక్ ప్రారంభం.



**నందికొట్కూరు ఏప్రిల్ 13 ( నంది పత్రిక)** పట్టణంలోనే ఆత్మకూరురోడ్డు లక్ష్మి క్లినికల్ మెడికల్ స్టోర్ ప్రక్కన నూతన డైసి చిన్నపిల్లల ప్రైవేట్ క్లినిక్ ను సోమవారం నిర్వాహకులు కే నాగన్న ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్జి, సిపిఐ ఎంఎల్ నాయకులు నరసింహులు , డాక్టర్ చంద్రశేఖర్, మాల మహానాడు నాయకుల శివప్రసాద్ హాజరయ్యారు. అనంతరం డైసీ చిన్నపిల్లల క్లినిక్ వైద్యుడు డాక్టర్ షేక్ సనావుల్లా ( ఎంబిబిఎస్ డిసిహెచ్ ) ప్రజా సంఘాల నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ షేక్ సనావుల్లా మాట్లాడుతూ చిన్నపిల్లలను మూడు నెలలు జాగ్రత్తగా చూసుకోవాలని, ఎండలు తీవ్రమైన నేపథ్యంలో వాంతులు విరోచనాలు జ్వరాలు వస్తాయని , పిల్లల తల్లిదండ్రులు అలసత్వం వహించకుండా తక్షణమే చిన్నపిల్లల డాక్టర్ సంప్రదించాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలకు వైద్య సేవలు అందించేందుకు డైసీ చిన్నపిల్లల క్లినిక్ ప్రారంభించడం జరిగిందని అందుబాటులో ఉండడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ మైనార్టీ నాయకులు మరియు స్వామి, సామెల్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానంది మండలంలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**మహానంది ఏప్రిల్ 13 (నంది పత్రిక):**– మహానంది మండలంలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడీఎస్ సూపర్వైజర్ కవిత తెలిపారు. ఆత్మకూర్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు మహానంది కేంద్రం -2 కు అంగన్వాడి కార్యకర్త(రాఎ), గాజులపల్లె 5 (దీఎ-దీ), బుచ్చమ్మ తోట అంగన్వాడి ఆయా (రాు), బసాపురం చెలిమ (రాజ)పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ సెంటర్లలో ఉన్న పోస్టులకు 14వ తేదీ నుండి 23 తేదీ లోపు దరఖాస్తుచేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు 23వ తేదీ సాయంత్రం 5 లోపు సంబంధిత కార్యాలయంలో అందజేయాలన్నారు.



## అంబేద్కర్ 135వ జయంతి సందర్భం

### అజయ్ పురం గ్రామంలో బైక్ యాత్ర ప్రారంభం

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ అజయ్ పురం గ్రామంలో గిరిజన సంఘం., కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు.అజయ్ పరువు నుండి జోగంపేట, నేరేడు బంధ, కళ్యాణ్ లావా వరకు బైకే యాత్ర నిర్వహించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ఆర్టికల్ 9 షెడ్యూల్లో చేర్చాలని, నాన్ షెడ్యూల్ గిరిజన మండలాలను ఏజెన్సీ ఏరియాలో కలపాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. రావికతం మండల కేంద్రంలో సర్వేనెంబర్ అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న చెత్తను తొలగించాలి. బాదంపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 41-లో 5-80 చెట్లు భూమిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం దళితులకు, గిరిజలకు కేటాయించాలి బాదంపాడు రెవిన్యూ పరిధిలో సీలింగ్ భూమి చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని తెలిపారు. దళితులకు గిరిజనులకు పట్టాలి ఇవ్వాలి. కొత్తకోట దళిత కాలనీకి మంచినీరు సౌకర్యం కల్పించాలి. గిరిజనులు సాగులోన భూములకు, సాగకు కల్పించి, గిరిజనులకు దళితులకు రక్షణ కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మోనాటరింగ్ కమిటీలో గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని, జెడ్ జోగంపేట పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. నర్సీపట్నం నుండి జెడ్ జోగిపేట్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, దళితులకు గిరిజనులకు ఇచ్చిన అధిక బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దళితులకు గిరిజనులకు నర్సీపట్నంలో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సాయి కార్యదర్శి కే గోవిందరావు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి చంద్రరావు. పాంగి పవన్ కుమార్. వంతల చిరంజీవి. గేమిల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్చానాయక్ తండాలో హెల్మెట్ పై అవగాహన.



**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):**బిచ్చానాయక్ తండా గ్రామ పంచాయతీలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ వినియోగంపై సర్పంచ్ వాంకుడోత్ రవినాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రవి నాయక్ గ్రామస్తులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల తీవ్రమైన గాయాలై తీర్వ ప్రాణనష్టం జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు రక్షణ లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని సూచించారు. గ్రామస్తులకు రోడ్డు నియమాలను పాటించడం, వేగాన్ని నియంత్రించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువత ఈ అలవాట్లు అలవర్చుకోవాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతివీరన్న, సెక్రటరీ రామకృష్ణ, వార్డుసభ్యులు కవిత, శ్రీదేవిసంతోష్, గ్రామ సిబ్బంది రవి, సోమ్లా, గ్రామ పెద్దలు, యువత, మహిళలు కైలా, స్వాతి, కవిత, బుజ్జి, అరుణ, ఈరి, మారు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ సూచనలను గ్రామస్తులు అభినందించారు. రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామస్తులు కోరుకున్నారు. హెల్మెట్ అవగాహన పట్ల గ్రామంలో మంచి స్పందన రావడం పట్ల సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడమే అరైవ్ అలైవ్ ప్రధాన ఉద్దేశ్యం.

### రహదారి భద్రత అరైవ్, అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్

### కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న.



**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):** ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరు తమ గమ్యాలను సురక్షితంగా చేరుకోవడమే అరైవ్, అలైవ్ ప్రధాన లక్ష్యమని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న అన్నారు. సోమవారం కేసముద్రం రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న ఆధ్వర్యంలో రహదారి భద్రత, అరైవ్, అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మున్సిపల్ కమిషనర్ టి.శ్రీనివాస రావులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడమే అరైవ్ అలైవ్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఇంటి నుంచి బయలుదేరిన వ్యక్తి క్షేమంగా తిరిగి రావడం ముఖ్యమన్నారు. అతివేగం, మొబైల్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి పనులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ప్రజలందరూ తమ ప్రాణాలకు సంబంధించిన బాధ్యత హెల్మెట్ ధరించడం, కారులో సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒకరిది బాధ్యతగా ఉండాలన్నారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమనే సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం సెకండ్ ఎస్ఐ నరేష్, వార్డ్ కౌన్సిలర్స్ కిషోర్, కృష్ణ, శరత్, సుభద్ర, భారతి, శారద, రాము, వీరష్, అరుణ, విజయ, ఉమ, అధికారులు, వార్డ్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కేది ఏ సామాజిక వర్గానికి?.



**కేసముద్రం, ఏప్రిల్ 13(నంది పత్రిక):** మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి గత రెండున్నర సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ప్రజల విద్యా అభివృద్ధికి కీలకమైన ఈ పదవిని వెంటనే భర్తీ చేయాలని జిల్లా ప్రజలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ నియామకంపై ఓసి, బిసి వర్గాల మధ్య పోటీ ఉన్న నేపథ్యంలో, సామాజిక న్యాయం, సమాన అవకాశాల పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం బిసి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. బిసి వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున నామినేటెడ్ పదవుల ద్వారా వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంలో బిసి వర్గానికి చెందిన యువ నాయకుడు గ్రంథాలయ చైర్మన్ పదవికి అర్హుడిగా నిలుస్తున్నారు. 2011 నుండి ఎన్ఎస్యూఐ లో పలు బాధ్యతలు నిర్వహిస్తూ, విద్యార్థి హక్కుల కోసం పోరాటం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అనేక కేసులు ఎదుర్కొంటూ తన ఉద్యమాన్ని కొనసాగించారు. హైదరాబాద్, న్యూఢిల్లీ లో జరిగిన పలు నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రస్తుతం ఇండియన్ యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. యువత సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన, అనుభవం, సామాజిక సేవా దృక్పథం దృష్ట్యా ఈ పదవికి సరైన అభ్యర్థిగా పరిగణించవచ్చు. అందువల్ల, మహబూబాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, గ్రంథాలయ చైర్మన్ నియామకాన్ని తక్షణమే పూర్తి చేసి బిసి వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నియామకం చెయ్యాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు

మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను వివేకా కూతురు సునీతా రెడ్డి దాఖలు చేశారు. ఈ కేసులో కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు రాలేదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అందువల్ల మరింత సమగ్ర తదుపరి దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com